




# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక








సంపుటి: 4 సంచిక: 4, పేజీలు - 08

శుక్రవారం, ఏప్రిల్ 26, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


## హైదరాబాద్ మెట్రోకు హైకోర్టు నోటీసులు

- హైదరాబాద్ నగరవాసికి అసౌకర్యం
- ప్రభుత్వానికి, మెట్రోకు హైకోర్టు నోటీసులు
- శబ్దకాలుష్యంపై వివరణ ఇవ్వాలని నోటీసులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ మెట్రోట్రైన్ శబ్ద కాలుష్యంపై హైకోర్టు మెట్రో ఎండీ, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. పరిమితికి మించి వస్తున్న శబ్దకాలుష్యంపై వివరణ ఇవ్వాలంటూ లేఖలో ఆదేశించింది.

6లో

## సీఎం టార్గెట్‌గా

# తెలంగాణ రాజకీయం

**- బీజేపీ, బీఆర్ఎస్ ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీనా.? రేవంత్ రెడ్డా.?**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ముక్కోణపు పోరాటంలా సాగుతున్నాయి. పైకి ఇలా కనిపిస్తున్నా జరుగుతున్న రాజకీయాన్ని చూస్తే మాత్రం రేవంత్ వర్సెస్ బీజేపీ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్లుగా పోరాటం జరుగుతోంది. అటు భారతీయ జనతా పార్టీ, ఇటు బీఆర్ఎస్ పార్టీ కూడా పూర్తిగా కాంగ్రెస్ పార్టీని కార్నర్ చేయడం లేదు. రేవంత్ రెడ్డినే టార్గెట్ చేస్తున్నాయి. రేవంత్ రెడ్డి సీఎంగా ఉండరని ప్రభుత్వం కూలిపోతుందని హెచ్చరికలు కూడా చేస్తున్నాయి. రేవంత్ రెడ్డి కూడా తనపై బీఆర్ఎస్, బీజేపీ కలిసి కుట్ర పన్నుతున్నాయని పాలమూరు బిడ్డ సీఎం పదవిలో ఉండకుండా చేసేందుకు కలిసిపోయారని అంటున్నారు రేవంత్ రెడ్డి ఆ రెండు పార్టీలు చేస్తున్న రాజకీయాన్ని అడ్వాంటేజ్ గా తీసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ కన్నా రేవంత్ రెడ్డే ప్రమాదకరంగా బీజేపీ, బీఆర్ఎస్ భావిస్తున్నాయా.?



### రేవంత్ రాజీనామా సవాళ్ల చుట్టూ బీఆర్ఎస్ రాజకీయం

హామీలు అమలు చేయకపోతే రేవంత్ రాజీనామా చేస్తారా అని హరీష్ రావు సవాల్ చేశారు. రెడీ అని రేవంత్ రెడ్డి అన్నారు. లోక్ సభ ఎన్నికల తర్వాత ప్రభుత్వం ఉంటుందో ఉండదో చెప్పలేనని కేసీఆర్ అంటున్నారు. తనతో పాతిక మంది ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారని అంటున్నారు. కానీ తాము ప్రభుత్వాన్ని పడగొడతామని ఆయన చెప్పడం లేదు. బీజేపీ పడగొడుతుందని జోస్యం చెబుతున్నారు. అగ్రనేతలే కాదు కేటీఆర్, హరీష్ రావు, బీజేపీలో జీ కిషన్ రెడ్డి మొదలుకుని

6లో

## ప్రధాని మోదీ, రాహుల్ గాంధీలకు

# ఈసీ షాక్

**- కోడ్ ఉల్లంఘనలపై నోటీసులు**



**న్యూఢిల్లీ (ప్రశ్నన్యూస్)** భారత ప్రధాని నరేంద్ర మోదీకి, లోక్ సభ ఎంపీ రాహుల్ గాంధీకి ఎన్నికల కమిషన్ షాక్ ఇచ్చింది. ఎన్నికల ప్రసంగాలలో వీరు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినట్టు ఎన్నికల సంఘం నేడు నోటీసులు జారీ చేసింది. దేశంలో స్వేచ్ఛాయుతమైన నిష్పక్షపాతమైన ఎన్నికల నిర్వహణపై ఫోకస్ చేస్తున్న కేంద్ర ఎన్నికల సంఘం దేశంలోని ప్రధాన పార్టీల అధ్యక్షులకు ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు సంబంధించి నోటీసులు పంపి సమాధానం కోరింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు, అలాగే కాంగ్రెస్ పార్టీ జాతీయ

6లో

## బిడ్డ బెయిల్ కోసం

# బీజేపీకి కేసీఆర్ మద్దత్తు

- చేవెళ్లలో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణ
- కారు తుప్పుపట్టి పోయినందుకే కేసీఆర్ బస్సు వేసుకొని యాత్ర చేస్తున్నారని ఎద్దేవా
- కేసీఆర్ పదేళ్లు ఫామ్ హౌస్ నుంచి బయటకు రాలేదని విమర్శ
- రిజర్వేషన్లు రద్దు చేస్తారు.. మోడీ, కేసీఆర్‌పై రేవంత్ సంచలన ఆరోపణలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తన బిడ్డకు బెయిల్ రావడం కోసం కేసీఆర్ బీజేపీకి మద్దతిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన రాజేంద్రనగర్‌లో రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేవెళ్లలో బీఆర్ఎస్ నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను బరిలోకి దింపినప్పటికీ వెనుక నుంచి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. కారు తుప్పుపట్టి పోయినందుకే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇప్పుడు బస్సు

6లో



## వీళ్లా వైఎస్సార్ వారసులు.?

**- అవినాష్ జీవితాన్ని నాశనం చేయాలని చూస్తున్నారు**

- పులివెందులలో సీఎం జగన్ నామినేషన్
- వైఎస్ కీర్తి ప్రతిష్టలను చెరిపేయడానికి కొందరు ప్రయత్నిస్తున్నారన్న జగన్
- వారి కుట్రలో తన చెల్లెమ్మలు భాగమయ్యారని విమర్శ
- అవినాశ్ రెడ్డి ఏ తప్పూ చేయలేదన్న జగన్
- బహిరంగ సభలో షర్మిల, సునీతలపై ఫైర్
- వీరు వైఎస్సార్ వారసులా అంటూ ఆగ్రహం



**కడప (ప్రశ్న న్యూస్)** మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో పరిణామాలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం ఉదయం నామినేషన్ కోసం పులివెందుల వెళ్లిన సీఎం జగన్ అంతకు ముందు సీఎస్ఐ గ్రౌండ్‌లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు. చిన్నాన వివేకాను చంపింది ఎవరో దేవుడికి, ఈ జిల్లా ప్రజలకు తెలుసన్నారు. వివేకాను చంపిన నిందితుడికి మద్దతు ఇస్తుంది ఎవరు.? వివేకాకు రెండో భార్య ఉన్నది నిజం కాదా.? ఎవరు ఫోన్ చేస్తే అవినాష్ అక్కడికి వెళ్లారో తెలియదా అని ప్రశ్నించారు. అవినాష్ ఇటీవల లేవనెత్తిన ప్రశ్నలు సహేతుకమే కదా వైఎస్ అవినాష్ ఏ తప్పు చేయలేదన్నారు. ఆయన ఎలాంటి తప్పు చేయలేదని బలంగా నమ్మాను కాబట్టే టికెట్ ఇచ్చానన్నారు. అవినాష్‌రెడ్డి జీవితం నాశనం చేయాలని చూస్తున్నారని పసుపు మూకలతో చెల్లెమ్మలు కుట్రలో భాగం అయ్యారన్నారు. తన సొంత లాభంకోసం ఎవరు ఈ కుట్ర చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారన్నారు. 'వైఎస్సార్ కుటుంబాన్ని టార్గెట్ చేసింది ఎవరు.? నాన్నగారిపై కక్షతో, కుట్రపూర్వకంగా కేసులు పెట్టింది ఎవరు?' అంటూ జగన్ ప్రశ్నించారు. వైఎస్సార్ పేరును ఛార్జిషీట్‌లో పేర్కొంది ఎవరు.? వైఎస్సార్ కీర్తి ప్రతిష్టలను చెరిపేయాలని, వైఎస్సార్‌సీపీకి పేరు దక్కవద్దని, విగ్రహాలు తొలగిస్తామని చెబుతున్నవాళ్లు, ఆ పార్టీలతో చేతులు కలిపినవాళ్లా? వైఎస్సార్ వారసులా?' అంటూ ఘాటుగా స్పందించారు. పసుపు చీరలు కట్టుకుని వైఎస్సార్ శత్రువులతో చేతులు కలిపిన వీళ్లా వైఎస్సార్ వారసులు? చంద్రబాబు, దత్తపుత్రుడు, బీజేపీలతో పాటు %ంశ్రీ% ఇద్దరు చెల్లెమ్మలతో కుట్రలో భాగం అయ్యారన్నారు. వైఎస్సార్, జగన్‌లపై లేనిపోని ముద్రలు వేసి దెబ్బ తీయడానికి చంద్రబాబు, దత్తపుత్రుడు, వదినమ్మ ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఆ కుట్రలో భాగంగా ఈ మధ్య వైఎస్సార్ వారసులమని కొందరు ముందుకు వస్తున్నారని ఆ మహానేతకు ఎవరు వారసులో చెప్పాల్సింది ప్రజలన్నారు. వైఎస్సార్ పేరు కనబడకుండా చేయాలని కాంగ్రెస్ ప్రయత్నించిందని

5లో

## రాయలసీమలో


# జగన్‌పై తిరుగుబాటు

**- ఇంటికి వెళ్లడం ఖాయమన్న చంద్రబాబు**

- రైల్వేకోడూరులో కూటమి ఎన్నికల ప్రచార సభ
- హాజరైన చంద్రబాబు, పవన్ కల్యాణ్, కిరణ్ కుమార్ రెడ్డి
- జగన్ ను ఇంటికి పంపించాల్సిన అవసరం ఉందన్న చంద్రబాబు
- ఇంత చెత్త ముఖ్యమంత్రిని తన జీవితంలో చూడలేదని వెల్లడి

**కడప (ప్రశ్న న్యూస్)** అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరులో నిర్వహించిన ఎన్డీయే కూటమి సభలో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రసంగించారు. ముఖ్యమంత్రి జగన్ ఒక అహంకారి అని, రాష్ట్రాన్ని దోచేసిన ఆ వ్యక్తిని ఇంటికి పంపించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఐదేళ్ల పాటు పరదాలు కట్టుకుని తిరిగాడని విమర్శించారు. ఇక్కడే ఉన్న కిరణ్ కుమార్ రెడ్డి గారు కూడా ముఖ్యమంత్రిగా పనిచేశారు, నేను 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉన్నాను ఏనాడైనా మేం పరదాలు కట్టుకుని తిరిగామా? అని చంద్రబాబు ప్రశ్నించారు. "ఇప్పుడు పరదాలు తీసేసి వస్తున్నాడు

6లో



## ఇది దద్దమ్మ ప్రభుత్వం కాకుంటే ఏందన్నట్టు.?

- నా బిడ్డను తీసుకపోయి అరెస్ట్ చేశారన్న కేసీఆర్



**భువనగిరి (ప్రశ్న న్యూస్)** తనను దేవుడు తెలంగాణ కోసమే పుట్టించారని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ప్రజల గుండె చీలిస్తే కనిపించేది కేసీఆర్ అని. కేసీఆర్ గుండె చీలిస్తే కనిపించేది తెలంగాణ ప్రజలు అని వ్యాఖ్యానించారు. సూర్యాపేట నుంచి మధ్యాహ్నం బయలుదేరిన కేసీఆర్

6లో

## ప్రపంచంలోనే ఖరీదైన ఎన్నికలు

- ఈ ఎన్నికల ఖర్చు, ఒక రాష్ట్ర బడ్జెట్ కు సమానం
- 2024 ఎన్నికల ఖర్చు రూ.1.36 లక్షల కోట్లు
- సగం బీజేపీదే అంటున్న రాజకీయ నిపుణులు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రస్తుతం దేశంలో సార్వత్రిక ఎన్నికల సమరం జరుగుతోంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ఎన్నికలు అంటే ప్రజాస్వామ్య పండగగా భావిస్తారు. ఇక భారత్‌లో జరిగే సార్వత్రిక ఎన్నికలను ప్రపంచ దేశాలు

6లో

## నా ఒంటిపై బట్టల గురించి

# మాట్లాడతారా.?

**- జగన్ నీది గుండెనా బండనా? అన్న షర్మిల**

**గుంటూరు (ప్రశ్న న్యూస్)** సొంత చెల్లెలు మీద ఇంగితం లేకుండా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతున్నారని ఏపీపీసీసీ చీఫ్, కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిల అన్నారు. వేలమంది సభలో సొంత చెల్లెలు వేసుకున్న బట్టలు మీద ప్రస్తావన చేస్తారా? ఎంత దిగజారుడు రాజకీయాలు.. అంత ఏం అవసరం ఉంది? అని షర్మిల నిలదీశారు. "నేను బాబు దగ్గర మోకరిల్లానట? పసుపు చీర కట్టుకున్నానట చంద్రబాబు స్క్రిప్ట్ నేను చదువుతున్నానట. పసుపు కలర్ ఏమైనా చంద్రబాబుకి పేటెంట్ రైటా? చంద్రబాబు పచ్చ కలర్ కొన్నారా?



6లో

## తెలుగు రాష్ట్రాల్లో

# ముగిసిన నామినేషన్లు

**- ఇక ప్రచార హోరు షురూ**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సార్వత్రిక ఎన్నికల కోసం నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. గురువారం మధ్యాహ్నం మూడు గంటల వరకు రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు స్వీకరించారు. గురువారం చివరి రోజు కావడంతో

6లో



## నరేంద్ర మోదీని మూడోసారి ప్రధానిని చేద్దాం



6లో

## కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలి

**పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్**



**మంథని( ప్రశ్న న్యూస్ )** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ నిర్వాహకులకు సూచించారు. గురువారం మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గంగాపురి, మంథని ఏఎంసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సందర్శించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో 17శాతం తేమ కలిగిన వరి ధాన్యాన్ని వెనువెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలన్నారు. అలాగే కేంద్రాల్లో కొనుగోలు, ట్రాన్స్పోర్టు వివరాలను సంబంధిత రిజిష్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. రైతుల యొక్క ధాన్యం కొనుగోలు, ట్రాన్స్పోర్టు వివరాలను త్వరితగతిన ట్యాబ్ లో నమోదు చేయాలని అన్నారు. వేసవి తీవ్రత ఎక్కువ ఉన్నందున రైతులు, హమాలీలు వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రం నిర్వాహకులు, రైతులు, లారీ డ్రైవర్లు, రైస్ మిల్లుల యజమానులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. కేంద్రాల్లో ఎలాంటి గన్నీ కొరత లేకుండా తగు ఏర్పాటు చేశామని తెలిపారు. ఆయన వెంట డీఎం శ్రీకాంత్, ఆర్డీఓ హనుమానాయక్, తహశీల్దార్ రాజయ్య, ఆర్ఐ రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి సతీష్, సహకార సంఘం కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాం రెడ్డి హైట్రిక్ విజయం పక్క...!!!

**- నామినేషన్ కు తరలిన కిష్టాపూర్ బీఆర్ఎస్ శ్రేణులు**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో నుండి మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ వెంకట్రాం రెడ్డి గురువారం నాడు నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా కిష్టాపూర్ గ్రామంలో నుండి సుమారు వందమంది కిష్టాపూర్ గ్రామం మాజీ సర్పంచ్ తిరునగరి గోదావరి వెంకటరాములు ఆధ్వర్యంలో వెంకట్రాంరెడ్డి నామినేషన్ కు మద్దతుగా కిష్టాపూర్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి హైట్రిక్ విజయం సాధిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు 10 సంవత్సరంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి తెలంగాణ ప్రజలు ఓటు వేస్తారని వారు తెలిపారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఎన్నో బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చింది తెలంగాణ ప్రజలను మోసం చేసింది కాకుండా ఆరు గ్యారెంటీలు, రెండు లక్షల రుణమాఫీ అమలు చేయకుండా ఏ ముఖం పెట్టుకొని ప్రజల్లోకి వస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు ఈ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెప్తారని తెలిపారు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీస్సులతోనే మెదక్ పార్లమెంట్ అభ్యర్థిని వెంకట్రాం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు గిఫ్ట్ ఇస్తామని కిష్టాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆశా వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గోదావరి వెంకట రాములు, బిఆర్ఎస్ యువజన అధ్యక్షుడు వరిగుంతం నాగరాజు , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,శీను, నరేందర్, ప్రశాంత్, సుధాకర్ గౌడ్, కిషన్,సత్యనారాయణ,శ్రీరాములు,పాపయ్య, అంజయ్య, సత్యం,మల్లేశం, ఎగౌండ, మహిళా సంఘ నాయకురాలు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అసలు ఏముంది ఆ డైరీలో రెండు రోజుల్లో తేలిపోనున్న విషయం




నందిగామ(ప్రశ్న న్యూస్) షాద్ నగర్ నియోజక వర్గంఅసలు ఆ డైరీ ఏమిటి అందులో ఇంతకు ఏముంది, అసలు ఎవరు ఈ తుమ్మూరి రాజారాం , ఆ రోజు మళ్ళీ మళ్ళీ ప్రోగ్రాం మేనేజర్ కాల్స్ చేయాల్సిన అవసరం ఏముంది,జీవన నైపుణ్యాలు నేర్పించే కింది స్థాయి ఉద్యోగికి మెయిల్స్ పంపాల్సిన అవసరం ఏమిటి.జూలై 18 2023 రోజున ఆ గ్రామంలో ఏం జరిగింది.ఇంకా జూలై 19 2023 రోజున ఉదయాన్నే నువ్వు రావాల్సిన అవసరం ఏమై ఉండొచ్చు,నకిలీ లబ్దిదారులను తయారుచేయాలని ఎందుకు అనుకున్నారు, ప్రోగ్రాం దాత ముందు వారికి అబద్దాలు చెప్పమని ఏడుస్తూ ఎందుకు చెప్పారు.సాయంత్రం అంతా అయ్యాక 15000 రూపాయలు దేనికోసం ఇచ్చారు.అసలు లబ్ధి దారులను ఎందుకు పిలవలేదు,మీరొక పై స్థాయి ఉద్యోగి మీ ఆధ్వర్యంలో 5 రాష్ట్రాల్లో కొన్ని వేలమంది ఉద్యోగులు పనిచేస్తున్నారు,కానీ మీరు రావాల్సిన అవసరం లేకున్నా ఎందుకు వచ్చారు.అసలు మీరు చేసిన తప్పు ఏమిటి,మీ ఒక్కరి కారణంగా అందరి ఉద్యోగులకు ఎసరు పడ్తుంది రెండు రోజుల్లో మీ అవకతవకలపై పూర్తి ఆధారాలతో ముందుకు రాబోతున్న మీ సంస్థ ఉద్యోగి.

## ఓట్లు అడిగే హక్కు బిజెపికి, బి ఆర్ ఎస్ కు లేదు

**- గత పదివేలుగా కేంద్ర, రాష్ట్రాలలో నిరంకుశ పాలన సాగించారు**

**- ప్రజలు మీ పాలనతో విసిగిపోయారు**

**- పిసిసి సభ్యులు బాబర్ ఖాన్, ఐఎన్టీయుసి రాష్ట్ర కార్యదర్శి రఘు**




షాద్నగర్ (ప్రశ్న న్యూస్) పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పిసిసి సభ్యులు బాబర్ ఖాన్, ఐఎన్టీయుసి రాష్ట్ర కార్యదర్శి రఘువ మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో భారతీయ జనతా పార్టీ కులమతాల మధ్య చిచ్చుపెట్టి ఓట్లు దండుకునే పద్ధతి అవలంబించుకుందని మండిపడ్డారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో బిజెపి నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. హిందూ వాదులమని చెప్పుకుంటూ ఓట్లు దండుకునే బిజెపి నాయకులు రాజస్థాన్ లో ప్రధాని మోడీ ఆడపిల్లల పుస్తేల గురించి మాట్లాడి, హిందూ సంప్రదాయాన్ని కించపరిచారన్నారు. ఇదేనా భారతీయ జనతా పార్టీ హిందూ సాంప్రదాయానికి ఇస్తున్న గౌరవం అని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని, స్వతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్రిటిష్ వారిని ఎదిరించి జైలు పాలైన ఘటనలు ఎన్నో ఉన్నాయని అన్నారు. దేశభక్తులు అని చెప్పుకునే బిజెపి పార్టీ నాయకులు ఎవరైనా స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నారా అని ప్రశ్నించారు. రాముని పేరు చెప్పి ఓట్లు అడుక్కునే బిజెపి పార్టీ దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత 14 మంది ప్రధానమంత్రులుగా పనిచేసి 56 లక్షల కోట్ల అప్పులు చేస్తే కేవలం 10 ఏళ్లలో బిజెపి ప్రభుత్వం 100 లక్షల కోట్ల అప్పులను చేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా ప్రైవేటు పరం చేసిన ఘనత బిజెపి పార్టీదేనని ఎద్దేవా చేశారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి ఇచ్చిన హామీని మరిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగంలో ఇప్పటికి 60 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. నిత్యవసర సరుకుల ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్న బిజెపి పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. నరేంద్ర మోడీ పాలనలో పుస్తెలు అమ్ముకొని జీవనం సాగించే పరిస్థితి తెచ్చారన్నారు. తెలంగాణలో రాజరిక పాలన చేసిన కేసీఆర్ అధికారం పోయిన తర్వాత బయటకు వచ్చి తిరుగుతున్నాడన్నారు. బీఆర్ఎస్ కు ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్లేనని, రెండు పార్టీలు ఒకటేనని అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో మహబూబ్నగర్ ఎంపీగా పనిచేసిన మన్నె శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చిందన్నారని అలా అనడానికి సిగ్గుండాలి అని మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు డిసెంబర్ నెలలో అయిందన్నారు. డిసెంబర్ నుండి ఏప్రిల్ మధ్య ఎక్కడైనా వర్షాలు పడతాయా అని ప్రశ్నించారు. ఎంపిగా గెలిచిన నాటినుండి ఎన్నిసార్లు నియోజకవర్గానికి వచ్చావని, అసలు షాద్ నగర్ నియోజకవర్గం గురించి నీకు తెలుసా అని ప్రశ్నించారు. ఇక బీఆర్ఎస్ చేస్తున్నట్లు విద్యుత్ అంతరాయం విషయంలో బహిరంగ సవాల్ కు సిద్ధమన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఇబ్రహీం, కేశంపేట మండలం పార్టీ అధ్యక్షుడు వీరేశం, కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచి బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేస్తాం

**- హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ రాం నగర్ కాలనీ లో చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కొరకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు.ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవడానికి హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీరాం నగర్ కాలనీ లో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సొంత గూటికి 'మ్యాడం' బాలకృష్ణ

**- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, జగ్గారెడ్డి, కొండండ రెడ్డి**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ నేత మ్యాడం బాలకృష్ణ సొంత గూటికి చేరుకున్నారు. గురువారం నాడు ఆయన గాంధీ భవన్ లో టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి,కోదండ రెడ్డి లు మ్యాడం బాలకృష్ణ కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ను మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో బలోపేతం చేయడంలో బాలకృష్ణ కీలక పాత్ర పోషించారు. అనేక ప్రజా ఉద్యమాలు నడిపారు. కాంగ్రెస్ కార్యకర్తలను వెన్నుదన్నుగా నిలిచారు. కొన్ని పరిస్థితుల దృష్ట్యా కొంతకాలం క్రితం పార్టీని వీడాల్సి వచ్చింది. నేడు కాంగ్రెస్ ఆహ్వానం మేరకు ఆయన తిరిగి గాంధీ భవన్ చేరుకుని కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఆయన రాకపట్ల జగ్గారెడ్డి అభినందించారు. ఎంపీ ఎన్నికల్లో పార్టీ కోసం మరింత కష్ట పడి పని చేయాలని జగ్గారెడ్డి, కొదండరెడ్డి లు మ్యాడంకు సూచించారు. పార్టీ విజయానికి తన శాయశక్తులా కృషి చేస్తానని మ్యాడం బాలకృష్ణ అన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు.ఆరు గ్యారెంటీలు అమలుతో ప్రజలు కాంగ్రెస్ పాలన పట్ల సంతృప్తిగా వున్నారని ప్రజల అభీష్టం మేరకు తిరిగి కాంగ్రెస్ లో చేరుతున్నట్లు బాలకృష్ణ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నేతలు బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆస్తి పన్ను ముదుపు అక్రమాలపై చర్యలు చేపట్టండి

**-చల్లా శోభన్**




**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** ఆస్తి పన్ను మదింపు వ్యవహారంలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరుతూ శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్ ను సిపిఐఎం నాయకులు చల్లా శోభన్, కొంగరి కృష్ణ ముదిరాజ్ లు కలిసి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. శేరిలింగంపల్లి సర్కిల్-20 పరిధిలోని డైమండ్ హిల్స్ మెయిన్ రోడ్ లోని ఓం మార్బుల్, లార్డ్ ఫర్నిచర్, కార్లంజ్, హ్యుందాయ్ షోరూం, ఉడీపీ హోటల్,ఆల్ సబా హోటల్ లతో పాటు ఇతర వాణిజ్య సంస్థల ఆస్తి పన్ను ముదింపులు అక్రమాలు జరిగాయని తెలిపారు.అందులో లార్డ్స్ ఫర్నిచర్ వ్యాపార సంస్థ సముదాయం 6వేల స్క్వేర్ ఫీట్ లో కొనసాగుతుండగా దానికి కేవలం 5 వందల స్క్వేర్ ఫీట్ కి మాత్రమే పన్ను విధించారని ఆమె దృష్టి కి తీసుకెళ్ళారు.ఇలాంటి ఎన్నో అక్రమాల వల్ల జిహెచ్ఎంసి ఆదాయానికి రావలసిన కోట్ల రూపాయలు పక్కదారి పడుతున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. డైమండ్ అండ్ హిల్స్ లో నిర్మాణమైన వాణిజ్య సంస్థలది ప్రతీది అక్రమ నిర్మాణాలేనని, పన్ను వసూళ్లలో కూడా అవకతవకలు జరిగాయి అన్నారు.వీటిపై పూర్తి స్థాయి విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## జహంగీర్ పీర్ దర్గాకు వచ్చిన భక్తులపై స్థానిక వ్యాపారుల దౌర్జన్యం



కొత్తూరు (ప్రశ్న న్యూస్) మండల పరిధిలోని జహంగీర్ పీర్ దర్గా దర్శన నిమిత్తం వారాసిగూడ నుండి విచ్చేసిన ఏనుగంటి రాజు తన కుటుంబంతో సహా గురువారం ఉదయం సుమారు 7 గంటల 30 నిమిషాల సమయంలో దర్గాకు చేరుకోగా, తమ సత్రాలలో ఉండాలని అడ్డగించి వారిలో వారు గొడవపడి చివరకు భక్తులను ఇబ్బందులకు గురిచేసి భక్తులపై చేయి చేసుకునే వరకు పరిస్థితులు వెళ్లడంతో రాజు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కే శ్రీనివాస్ తెలిపారు. ఏనుగంటి రాజు ఇచ్చిన ఫిర్యాదుతో షేక్ బురాన్, సయ్యద్ జమాన్ పై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ తెలిపారు.

## ఈవీఎంలు, రద్దుచేసి బ్యాలెట్ విధానాన్ని కొనసాగించాలి.?

**- 10 పది సంవత్సరాలు ఏబిసిడి తో, మాదిగలను మోసం చేసింది బిజెపి ,మళ్లీ మోసం చేయాలని చూస్తుంది**

**- మాదిగలు ఎవరు బిజెపికి ఓటు వేయద్దు**

**- ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్**



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )** భారత ప్రధానమంత్రికి నేను పుర్ర ప్రభాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు, ఓ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ , నీకు దమ్ము ధైర్యం ఉంటే ఈ దేశంలో లోకు సభ ఎన్నికలు రుగుతున్నాయి, ఈవీఎంతో జరిగిన 10% శాతం మిగిలిన రాష్ట్రాలకు ఈవీఎం కాదు, బ్యాలెట్ విధానంతో ఎన్నికలు జరిపించాలి, ఈ దేశంలో సబండ వర్గాల కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ గొప్ప చదువులు చదివి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓసిలు, లందరికీ ప్రతివారికి రిజర్వేషన్లు కల్పించిండు అందులో నువ్వు బీసీ కాదా ఎంపీల కోరం ఉంటేనే కదా ఈదేశానికి ప్రధానవి అయింది నీ రాజకీయ వెనుక ఏముందో ఈ దేశంలో 140 కోట్ల జనాభా ప్రజలు అందరూ చూస్తున్నారు ఇంకా మా తెలంగాణకు వచ్చేసరికి మా మాదిగ అధినాయకుని (మా పెద్దమనిషిని) అడ్డుపెట్టుకొని మాదిగ మాదిగ ఉపకులాల ఓట్లను ఏబిసిడి పేరుతోని కొల్లగొట్టాలని చూస్తున్నావ్, ఇంకొకటి కూడా చూడు మా పెద్దమనిషి మాట అట్టే మాటే ఆయనను మోసం చేస్తే నీకు ఉంటుంది, ఆసమయం అప్పుడు తెలుస్తుంది మాదిగల శక్తి ఆ శక్తికి నీవు పాతాళలోకం పోవాల్సిందే,అని చెప్తున్నాం ఇప్పటికైనా నిన్న గజేంద్ర సింగ్ రాజ్యాంగం మారిస్తే తప్పేంటి అన్నాడు మీ గజేంద్ర సింగ్ ను తోక ముడుచుకుమని చెప్పు లేదా , రాజకీయ భవిష్యత్తు ఉండదని గుర్తుచేస్తున్నాం , మోడీ ఎన్నికల బ్యాలెట్ తేండ్రి, ఈవీఎంలు రద్దు చేయండి, ప్రజలకు వచ్చే 5 సంవత్సరాలకు ఒక్కసారి వచ్చే ఓటును దోసుకొని రాజ్యం ఏళ్తున్నారు ఈవీఎంలకు ఖర్చు పెట్టి ధనం బ్యాలెట్ పేపర్ కు ఎందుకు పెట్టరు, ఈ ప్రధానమంత్రి, భోజన చేసేది ఇతర అతర ఖర్చు 100 కోట్లు, చిల్లర ఒక వ్యక్తికి 1కోటి రూపాయల కలదు, 50 లక్షల రైతులపైన కార్పొరేషన్లు ఏర్పాటు చేయనంటివి నల్లధనాన్ని తెచ్చి దేశ ప్రజలకు అదేవిధంగా చూస్తానన్నావు ఆ నల్లధనం ఎవరి ఇల్లు చేరింది చెప్పాలి, 140 కోట్ల జనం కంటే రెంటింపు మోడీ దగ్గర ఉన్నది, రేపు మళ్లీ బిజెపి వస్తే ఈ దళిత వర్గాల పైన దాడులు జరిగే అవకాశం ఉంటుంది, మాదిగలు బిజెపికి ఓటు వేయదని కోరుతున్నాం, మీ ఇష్టం ఉన్న పార్టీకి ఓటు వేయండి కానీ బిజెపికి ఓటు వేయదని తెలియజేస్తున్నాను.

## సోషల్ మీడియాలో పోస్టులపై పోలీసుల ప్రత్యేక నిఘా




**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** సామాజిక మాధ్యమాల్లో చట్టవ్యతిరేక పోస్టులు చేసే వారిపై ప్రత్యేక నిఘా పెట్టడంలో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ లో సోషల్ మీడియా ట్రాకింగ్




సెంటర్ ను సీపీ శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్విటర్, ఫేస్బుక్, వాట్సాప్, ఇతర సోషల్ మీడియాల్లో ఓ వర్గాన్ని కించపరుస్తూ పోస్ట్ చేసినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రీతిలో పుకార్లు ప్రచారం చేసినా జైలుకు వెళ్లాల్సి ఉంటుందన్నారు.

# సంపాదకీయం

## ఆమ్ ఆద్మీ పార్టీ భవిష్యత్తు ఏంటీ....

దేశ రాజధాని ఢిల్లీ పాలన అనిశ్చితంగానే కొనసాగుతున్నది. ఆప్, బిజెపి రాజకీయ వ్యూహ, ప్రతివ్యూహాల మధ్య ఢిల్లీ గమ్యం ఎటు, ఈ ప్రభుత్వ భవితవ్యం ఏమిటన్నది ఎవరూ చెప్పలేకపోతున్నారు. ఆప్ ఇటీవలి వరుస ఎన్నికల పరాజయాల వల్ల రాజకీయంగా పగిలిపోయింది మరియు ప్రత్యామ్నాయ రాజకీయాల కోసం చారిత్రక ఆదేశాన్ని నాశనం చేసిందని బీజేపీకి ప్రధాన ప్రతిపక్షంగా నిలిచే సువర్ణావకాశాన్ని పూర్తిగా తిరస్కరించే స్థితిలో ఉంది. ఘర్షణాత్మక ఎన్‌కౌంటర్లు మరియు వ్యతిరేక రాజకీయాలు వారి ఎన్నికల పునాదిని క్షీణింపజేశాయి.ఢిల్లీలో మే 25న ఎన్నికలు జరగబోతుండడంతో ఈ అనిశ్చిత పరిస్థితులకు కారణమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ తీహార్ జైలు నుంచి పాలన సాగించేందుకు జైలు నిబంధనలు అనుమతించకున్నా ఆయన అక్కడి నుంచే పాలన సాగిస్తున్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా చెబుతూ ప్రత్యామ్నాయ ముఖ్యమంత్రిని ఎన్నుకోవాలని కోరుతున్నారు.రాష్ట్రపతి పాలన తప్పదని ఆయన హెచ్చరిస్తున్నారు. తన స్థానంలో మరో ముఖ్యమంత్రిని ఎన్నుకునే అవకాశమున్నా బిజెపి రాష్ట్రపతి పాలన విధిస్తే అది ఎన్నికల్లో తమకు అనుకూలిస్తుందని కేజ్రీవాల్ ప్రత్యామ్నాయ సిఎంను ప్రకటించడం లేదు. ఇది గ్రహించిన బిజెపి కూడా రాష్ట్రపతి పాలనకు తొందరపడడం లేదు. దీనితో ఢిల్లీ పాలన గందరగోళం మరి కొంత కాలం కొనసాగే అవకాశాలున్నాయి. ఈ కేసులోని విచారణపరమైన అంశాలతో సంబంధం లేకుండా కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని నిర్ధారించడానికి వీలులేని పరిస్థితి ఎదురైంది. దీంతో ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం అగ్నిపరీక్షలో పడింది. కేజ్రీవాల్ జైలులో ప్రతివారం ఇద్దరు మంత్రులతో ఆయా విభాగాలకు సంబంధించి పాలనా పరమైన అంశాలపై చర్చిస్తారని, సమీక్షించి ఆదేశాలు జారీ చేస్తారని ఆమ్‌ఆద్మీ పార్టీ ప్రకటించింది.జైలు మేన్యువల్ నిబంధనల ఆచరణ చర్చకు దారి తీసింది. జ్యుడీషియల్ కస్టడీలో ముఖ్యమంత్రులు ఉన్నప్పుడు కల్పించిన అవకాశాలను ఆసరా చేసుకుని కేజ్రీవాల్ జైలు మేన్యువల్ గ్యాప్‌ను ఉపయోగించుకుంటున్నారని, జైలు అధికారులు కూడా దీనికి అనుమతిస్తున్నారన్న అభిప్రాయం వస్తోం ది. అయితే జైలు మేన్యువల్ కార్యాచరణ (మోడస్ ఆపరెండి) అలా లేదు. ముఖ్యమంత్రిగా జైలులో బాధ్యతలు నిర్వర్తించే అవకాశం అది కల్పించడం లేదు. కేబినెట్ సమావేశాలు నిర్వహించడం కానీ, ఫైళ్లను సమీక్షించడం కానీ జైలు మేన్యువల్ ప్రకారం వీలుకాదు. ముఖ్యమంత్రిగా కొనసాగడానికి కేజ్రీవాల్‌కు చట్టపరమైన అర్హత ఉన్నప్పటికీ, ఆ విధంగా విధులు నిర్వహించడానికి జైళ్ల మార్గదర్శకాలు ఒప్పుకోవు. ఈ విషయంలో ఖైదీల హక్కుల పరంగా జైలు మేన్యువల్ చాలా నిర్మాణాత్మకంగా ఉంది.విచారణలో ఉన్న ఖైదీలు తమ కుటుంబీకులకు, సన్నిహిత బంధువులకు, స్నేహితులకు, న్యాయవాదులకు ఆస్తికి సంబంధించిన వివాదాలపైనే సమాలోచనలు చేయవలసి ఉంటుంది. అలాగే ఆ మేరకు లిఖితపూర్వకంగా డాక్యుమెంట్లపై సంతకాలు చేయడానికి వీలుంటుంది. అంతేకానీ రాజకీయ చిక్కులతో ముడిపడి ఉన్న ఏ వ్యవహారంపైనయినా, సంబంధిత డాక్యుమెంట్లపై సంతకం చేయరాదు. ఈ నిబంధన జైలులో ఉన్న ఏ ముఖ్యమంత్రికైనా వర్తిస్తుంది.ముఖ్యమంత్రిగా సమర్ధవంతంగా పనిచేసే అవకాశం ఈ నిబంధన కల్పించదు. ఈ కారణంగానే భూమి వ్యవహారంలో మనీలాండరింగ్ కేసులో జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను గత ఫిబ్రవరిలో ఇడి అరెస్ట్ చేసినప్పుడు ముఖ్యమంత్రిగా పాలన సాగించలేని పరిస్థితి ఏర్పడింది.అరెస్ట్ అయిన తరువాత ముఖ్యమంత్రిని ఎన్నుకోవలసిన అవసరం ఏర్పడింది. రెండు రోజుల తరువాత జార్ఖండ్ ముక్తిమోర్చా నేత చంపాయి సోరెన్‌ను అక్కడి ప్రభుత్వం ముఖ్యమంత్రిగా నియమించుకుని ప్రమాణ స్వీకారం చేయించింది. నిబంధనల ప్రకారం లెజిస్లేటివ్ సభ్యుడు ఎవరైనా ఏదైనా కేసుల్లో అరెస్ట్ అయినప్పుడు జైలు నుంచి శాసన సభ స్పీకర్‌తో మాత్రమే సంప్రదింపులు జరపవలసి ఉంటుంది. కేజ్రీవాల్ విషయంలో అలా ఏం జరగడం లేదు. తన వారసునిగా ముఖ్యమంత్రి బాధ్యతలు చట్టపరంగా ఎవరికీ అప్పగించలేదు. అధికారికంగా ప్రభుత్వంలో ఎలాంటి హోదాలేని తన భార్య సునీతకు, పార్టీ ఎంఎల్‌ఎలకు, కార్యకర్తలకు జైలు నుంచే ఆదేశాలు అందిస్తున్నారు. తనతో పాటు ఆరుగురే తన ఆదేశాలు అమలు చేసేవారిగా కేజ్రీవాల్ చెబుతున్నారు.

ఈ ఆరుగురిలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా ఉన్నారు. కానీ చట్టపరంగా ఇదెంత వరకు ఆచరణయోగ్యం అన్నది ప్రశ్న. ఢిల్లీలో ఇప్పుడు రాజ్యాంగపరమైన పాలన విచ్ఛిన్నమైందన్న వాదన వస్తోంది. 1991లో రాజ్యాంగంలో చేరిన ఆర్టికల్ 239 ఎబి ఆధారంగా లెఫ్టినెంట్ గవర్నర్ ఢిల్లీలో పరిపాలన నిబంధనల ప్రకారం సాగడంలేదని చెబుతూ రాష్ట్రపతి పాలనకు సిఫార్సు చేసే అవకాశం కూడా కనిపిస్తోంది.ఈ నేపథ్యంలోఅసాధారణ పద్ధతిలో ఢిల్లీ పాలనా వ్యవహారాలను ముఖ్యమంత్రి కేజ్రీవాల్ సాగించడం

తనతోపాటు తన పార్టీని రాష్ట్రపతి పాలన చట్రంలో ఇరుక్కునేలా చేయడమవుతుంది. అందుకని ముఖ్యమంత్రి పదవి నుంచి కేజ్రీవాల్ వైదొలగి, లోక్‌సభ ఎన్నికల ప్రచారంపైనే దృష్టి కేంద్రీకరిస్తే చట్టపరమైన చిక్కులు తగ్గుతాయని రాజకీయ పరిశీలకులు సూచిస్తున్నారు

# అటు భద్రాద్రి.. ఇటు పాపికొండలు

- పర్యాటక సందడి షురూ - శైవక్షేత్రాల సందర్శనకు చలో
- సిటీ టూర్.. అనంతగిరి పర్యటన
- తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రత్యేక ప్యాకేజీలు



పర్యాటక సందడి తిరిగి మొదలైంది. కోవిడ్ కారణంగా చాలా కాలంగా ఇళ్లకే పరిమితమైన నగరవాసులు కాలక్షేపం కోసం పర్యటనలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ పర్యాటకుల అభిరుచికి అనుగుణమైన ప్యాకేజీలను రూపొందించింది. నగరంలోని చారిత్రక, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ఏసీ, నాన్ ఏసీ బస్సుల్లో హైదరాబాద్‌ను సందర్శించే సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది.





జూపార్కు, తారామతి బారాదరి, గోల్కొండ తదితర పర్యాటక ప్రాంతాలను సందర్శించవచ్చు. ఈ పర్యటన కోసం ఏసీ వాహనాల్లో రూ.350, నాన్ ఏసీ వాహనాల్లో రూ.250 వరకు చార్జీ ఉంటుంది. పర్యటనలో భాగంగా టిఫిన్, భోజనం, వివిధ ప్రాంతాల్లో సందర్శన టికెట్ల రుసుము పర్యాటకులే చెల్లించాల్సి ఉంటుంది. రవాణా సదుపాయాన్ని మాత్రమే పర్యాటక అభివృద్ధి సంస్థ కల్పిస్తుంది. హుస్సేన్‌సాగర్‌లో బోటు షికారు కూడా అందుబాటులోకి తెచ్చారు.కాకతీయ రీజియన్ యాత్ర: ఉదయం 9.30 గంటలకు హైదరాబాద్ నుంచి బస్సు బయలుదేరుతుంది. 2వ రోజు రాత్రి 9 గంటలకు తిరిగి చేరుకుంటారు. కాళేశ్వరం, రామప్ప, వేయిస్తంభాల గుడి, యాదాద్రి, కీసర తదితర పుణ్యక్షేత్రాల సందర్శన ఉంటుంది. పెద్దవారికి రూ.1,550, పిల్లలకు రూ.1,320 చొప్పున చార్జీ ఉంటుంది.

**శైవ క్షేత్రాల సందర్శన..**


శాతవాహన యాత్ర: ఈ పర్యటన కోసం నగరం నుంచి ప్రతి సోమవారం ఉదయం 7 గంటలకు బయలుదేరి తిరిగి రాత్రి 10 గంటలకు చేరుకుంటారు. వేములవాడ, కొండగట్టు, ధర్మపురి తదితర ఆలయాల సందర్శన ఉంటుంది. బస్సు చార్జీ పెద్దవారికి రూ.1300, పిల్లలకు రూ.1040 చొప్పున ఉంటుంది. ఆలయ ప్రవేశ రుసుము, భోజనం వంటివి పర్యాటకులే ఏర్పాటు చేసుకోవాలి. పంచారామాలకు: ఆంధ్రప్రదేశ్‌లోని పంచారామాలకు కూడా హైదరాబాద్ నుంచి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. ఇది 3 రోజుల పాటు ఉంటుంది. ఉదయం 9 గంటలకు బయల్దేరి 3వ రోజు ఉదయం 7 గంటలకు తిరిగి నగరానికి చేరుకుంటారు. అమరావతి, పాలకొల్లు, భీమవరం, ద్రాక్షారామం, సామర్లకోట క్షేత్రాలను సందర్శించవచ్చు. పెద్దవారికి రూ.3,500, పిల్లలకు రూ.2,800 చొప్పున చార్జీలు ఉంటాయి.

**బుకింగ్ ఇలా..** ఈ పర్యటనల కోసం తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.ఆన్‌లైన్‌లోనే టికెట్లు బుక్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం 040%-- 29801040, 98485 40371

**ప్రకృతి ఒడిలో..** పాపికొండల యాత్ర: ఇది ప్రతి శుక్రవారం ఉంటుంది. రాత్రి 8.30 గంటలకు బయలుదేరుతారు. శనివారం ఉదయం భద్రాద్రికి చేరుకుంటారు. శ్రీరాముడి దర్శనం అనంతరం పర్ణశాలకు వెళ్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం పాపికొండలకు వెళ్తారు. రాత్రికి కొల్లూరులోని బ్యాంబూ హట్స్‌లో బస ఉంటుంది. మరుసటి రోజు బయలుదేరి తిరిగి నగరానికి చేరుకుంటారు. పెద్దవారికి చార్జీ రూ.4,594 ఉంటుంది. పిల్లలకు ఇందులో 80 శాతం వరకు చార్జీ ఉంటుంది.

**ఆధ్యాత్మికం.. రమణీయం..** అనంతగిరిహిల్స్: వికారాబాద్ సమీపంలోని అద్భుతమైన పర్యాటక ప్రాంతం అనంతగిరి విహారం కోసం నగరం నుంచి ఉదయం 9 గంటలకు బయల్దేరి రాత్రి 8 గంటలకు తిరిగి చేరుకుంటారు. అనంతగిరి కొండల్లో రమణీయమైన ప్రకృతిని ఆస్వాదించడంతో పాటు, పద్మనాభస్వామి ఆలయాన్ని సందర్శించవచ్చు. ఈ టూర్ కోసం పెద్దవారికి రూ.900, పిల్లలకు రూ.720 చొప్పున చార్జీ ఉంటుంది.

**సిటీ టూరు.. బోటు షికారు..** సిటీ టూర్‌లో భాగంగా బిర్లా టెంపుల్, నిజామ్ మ్యూజియం, చౌమొహల్లా ప్యాలెస్, చార్మినార్ (బయట నుంచి మాత్రమే),





# మూగబోయిన మహిళా సంఘాలు



- మంటగలిసిన మానవత్వం
- దారితప్పిన యువత
- చిత్తు జీవితాన్ని నాశనం చేసిన కామ మత్తు

చెట్టుకు చీర కట్టిన ఏగేసుకొని వచ్చే మీ లాంటి మాగాల్లు ఉన్నంత కాలం మాలాంటి వాళ్లకు రక్షణ ఉండదు అని ఓ సినిమాలో కామాంధుల గురించి చక్కగా చెప్పారు దర్శకులు. అలింటి పరిస్థితే మన హైదరాబాద్ లోని మూసాపేటలో జరిగింది ఓ సంఘటన. దేవుడు వేసిన శిక్షో లేక పేదరికమే ఆ పాలిట శాపమో తెలియదు కానీ.. కూటి కోసం కోటి తిప్పలు అన్నట్టు ఆమె పూట గడవడం కోసం రోడ్డు పక్కల చెత్త కాగితాలు ఏరుకుని జీవనం గడుపుతున్న ఆమె జీవితానికి ఆడతనం పాపమైంది. కామంతో కొట్టుకు చస్తున్న మగ మృగాలు జాలీ దయా లేకుండా ఆమె జీవితాన్ని నాశనం చేశాయి.. పాపం చెప్పుకోవడానికి తోడులేక కాపాడే నాధుడు లేక ఏంత విలవిలలాడిందో ఆ తల్లి తెలియదు కానీ.. తీవ్ర రక్త స్రావంతో ఆమె అక్కడికి అక్కడే చనిపోయింది. సరిగ్గా ఈ సంఘటన జరిగి నేటికి మూడు రోజులు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలిసులు తెలిపారు. కానీ ఇప్పటి వరకు ఏలాంటి మార్పు కనబడలేదు. కేసులో తోడులేని అభ్యాగురాలు అందులో చిత్తు కాగితాలు ఏరుకునే చిత్తు జీవితం మనకెందుకులే అనుకున్నాయేమో తెలియదు కానీ ఈ సంఘటన జరిగి మూడు రోజులు గడిచిన మహిళా సంఘాలు మాట్లాడలేదు. మానవత్వంతో ఎవరు ప్రశ్నించలేదు. అదే కాస్త డబ్బు ఉన్న వాళ్లో లేక పేరు ప్రతిష్టలు ఉన్న వాళ్లైతే యావత్తు రాష్ట్రం, కొన్ని కొన్ని సందర్భాలలో దేశం కూడా కొవ్వత్తుల ర్యాలీ చేస్తుంది. అంతే కాదు దిశా లాంటి సంఘటనలకు పోలీసులు సైతం ఎన్ కౌంటర్ చేసిన రోజులు ఉన్నాయి. నిర్భయ లాంటి సంఘటనలో కొన్ని సంవత్సరాల తర్వాత నిందితులకు ఉరిశిక్ష విధించారు. ప్రస్తుతం అలా జరగలేదు. కేసు వేసే నాదుడు లేదు.. ప్రశ్నించే మనిషి లేదు. అందుకే కాబోలు ఆమె జీవితం అనాధగా అర్ధంతరంగా ముగిసింది.

వినాస్త్రీయా జననం నాస్తి,
వినాస్త్రీయా గమనం నాస్తి,
వినాస్త్రీయా జీవం నాస్తి,
వినాస్త్రీయా సృష్టియేవా నాస్తి

స్త్రీ లేనిదే జననం లేదు. స్త్రీ లేనిదే గమనం లేదు. జీవం లేదు.. స్త్రీ లేనిది అసలు ఈ జగతే లేదు అని పెద్దలు, శాస్త్రాలు ఎంత చెప్పినా ఎన్ని చేసినా.. స్త్రీల మాన ప్రాణాలకు మాత్రం రక్షణ లేకుండా పోతోంది. ఇంట్ల, బయట, ఏక్కడో ఒకచోట ఏదో ఒకప్పుడు స్త్రీపై అఘాయిత్యాలు చేయకుండా మగ మానవ మృగాలు ఆగలేకపోతున్నాయి. చిన్న పిల్లలు, ముసలివాళ్లే కాదు. పొట్టకూటికి కోసం తిప్పలు పడుతున్న వారిని కూడా వదలడం లేదు. మనిషికి మనిషికి తోడు అవసరం కాబట్టే దేవుడు ఆడ మగ తేడాలు చేశాడు అంతే. మాన ప్రాణాలను తియ్యడానికి కాదన్న విషయం ఈ మృగాల్లకు ఏలా చెప్పాలి. ధనవంతులైన పేదవారైన కామంధులకు ఆడతనమే కనిపిస్తుంది. మరెందు సాటి మనుషులకు ఆమె మాన ప్రాణాలు కనిపించలేదు. ఇప్పటికైన కళ్లు తెరవండి ఇప్పటికే ఆడపిల్లను కనాలంటే భయపడుతున్న తల్లిదండ్రులకు మేమున్నామన్న ధైర్యం చెప్పండి. చిత్తు జీవితాన్ని మత్తు జీవితాన్ని నాశనం చేసింది. ఆ మహిళకు న్యాయం చేయడానికి చేయి చేయి కలిపి ముందుకు నడవండి.



కవిరాత్న అమీనా కలందర్,
జై భారత్ సాహితీ సేవా సంస్థ అధ్యక్షురాలు,
జర్నలిస్ట్

## ఆర్ డబ్ల్యూ ఎస్ ముత్తారం ఏఈ ప్రణవ్ అవినీతి అక్రమాలు అన్యాయాల పై పెద్దపల్లి ఈఈ కి డిప్యూటీ ఈ ఈ కి పిర్యాదు



మంథని( ప్రశ్న న్యూస్) ముత్తారం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గా విధులు నిర్వర్తిస్తున్న ప్రణవ్ అవినీతి అక్రమాలను ప్రశ్నించినందుకు కుట్ర పూర్వకంగా 35000/- రూపాయల విలువగల ఇంకుడు గుంట పైన మరియు ప్రభుత్వ బోరు ముందు పశువుల తోటి నిర్మించడానికి ఏపీవో ప్లేస్ చూపించగా ఏలాంటి పర్మిషన్ తీసుకోకుండా ప్రభుత్వ బోర్ ను డిస్మెంటల్ చేయడమే కాకుండా ఇంకుడు గుంట పైన ఏఈ దగ్గరుండి మరి మిషన్ భగీరథ నిర్మింపచేసి నాకు ఆర్థికంగా నష్టం చేకూర్చున్నాడు , నాకు నా అన్నలకు మిషన్ భగీరథ నల్ల కలెక్షన్ గత మూడు సంవత్సరాల నుంచి అడిగిన ఇవ్వకపోవడం కాకుండా, వాట్సాప్ లలో బూతు వీడియోలు పంపుతూ చుసిన వెంటనే ఎవిరీవన్ డిలీట్ కొడుతూ న్యూ సెన్స్ చేస్తున్నాడు. అంతేకాకుండా జానవాశాలకు దూరంగా ప్రజలకు ఉపయోగపడని చోట ప్రైవేట్ బోర్లకు ఎంబి రికార్డ్ చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నావని ప్రశ్నించినందుకు పై వాటినీ దృష్టిలో ఉంచుకొని నా ఫోన్ లిఫ్ట్ చేయండి వర్కింగ్ ఎస్టిమేషన్ ఉందని మెసేజ్ పెట్టినప్పటికీ రిప్లై ఇవ్వకుండా రెండు వర్కులకు నాకు తీర్మానం ఉన్నప్పటికీ వేరే వ్యక్తికి కాంగ్రెస్ కార్యకర్త చేసుకుంటాడు ఇవ్వు లేకుంటే నీకు ఎంబి రికార్డ్ చేయనని బెదిరించినాడు, కుట్రతో మోసంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అనుకూలంగా వ్యవహరించిన ఏఈ ప్రణవ్ పై శాఖాపరమైన చర్యలతో పాటు చట్ట పరమైన చర్యలు చేపడుతూ వీలైతే విధుల నుండి శాశ్వతంగా తొలగించగలరని ఫిర్యాదు చేసినట్టు బోల్లంపల్లి సంతోష్ కుమార్ గౌడ్ తెలిపారు,

## ఒకే రోజు ఇద్దరి నేతన్నల ఆత్మహత్య

**- పవర్లూమ్ కార్మికులకు ఉపాధి చూపి వరుస ఆత్మహత్యలు ఆపాలి**

**- సాయి, మల్లేశం కుటుంబాలకు 25 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియో చెల్లించాలి: సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్ బాబు డిమాండ్**





సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) గత నాలుగు నెలలుగా వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో ఉండడంతో ఓ వైపు ఆకలి చావులు మరో వైపు అప్పుల బాధలతో పవర్లూమ్ కార్మికులు వరుసగా ఐదుగురు ఆత్మహత్యకు పాల్పడ్డారని, తక్షణమే కార్మికులకు ప్రభుత్వం ఉపాధి చూపి ఆత్మహత్యలను ఆపాలని, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిరిసిల్ల పద్మా నగర్ లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన అడిచర్ల సాయి (25) మృతదేహాన్ని సందర్శించి ఆ కుటుంబ సభ్యులను ఓదార్చారు. తంగళ్ళపల్లి లో ఆకారపు మల్లేశం (60)ఉపాధి చూపుతున్న ధారమే తను ఉరితాడుగా మార్చుకొని మరణించాడని ఆవేదన వ్యక్తం చేశారు. మాట్లాడుతూ గత నాలుగు నెలల వస్త్ర పరిశ్రమ సంక్షోభం వల్ల సాంచలు బంద్ కావడం వల్ల ఏ రకమైన ఉపాధికి నోచుకోకపోవడంతో కుటుంబాలు అర్ధాకలితో అవస్థ పడుతున్నాయని తెలిపారు. అప్పుల భారం మీద పడి, కుటుంబ పోషనే బరువై ఇబ్బంది పడుతున్న కారణంగా దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యల వైపు అడుగులేస్తున్నారనిచెప్పారు ప్రభుత్వం ఉపాధి చూపకపోవడం వల్లనే ఈ దారుణాలు జరుగుతున్నాయని తక్షణమే కార్మికులకు రావలసిన యారాన్ సబ్సిడీ 18 కోట్ల రూపాయలు, వస్త్ర పరిశ్రమ పెండింగ్ బకాయిలు 283 కోట్ల రూపాయలు తక్షణమే విడుదల చేయాలన్నారు. ఇదే చివరి ఆత్మహత్య కావాలన్నారు. ఆత్మహత్యల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న ఐదు కుటుంబాలకి 25 లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియో చెల్లించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు స్కైలాబ్ బాబు వెంట ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మూషం రమేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోడం రమణ, జవ్వాజి విమల, ముక్తి కాంతా అశోక్, సిఐటియు నాయకులు అన్నల్ దాసు గణేష్, వార్పిన్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిరిమల సత్యం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ

**మలేరియా వ్యాధిని నిర్మూలిద్దాం**

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య**



ములుగు (ప్రశ్న న్యూస్)ఈరోజు ప్రపంచ మలేరియా దినోత్సవం ను పురస్కరించుకొని, ములుగు మండలంలోని మల్లంపల్లి గ్రామం వారాంతపు సంత లో వైద్య సిబ్బందిచే మలేరియా పై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది.

ఈ యొక్క ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మలేరియా వ్యాధిని ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరము ఏప్రిల్ 25రోజున. ప్రపంచ మలేరియా దినం జరుపుకుంటామని తెలిపారు.

మొట్టమొదటిగా ఇది 2008వ సంవత్సరమున ప్రారంభించడం జరిగిందని,మలేరియా వ్యాధిని నిర్మూలించవచ్చుని, నివారించవచ్చుని, మలేరియా వ్యాధికి చికిత్స ఉందని తెలిపారు.మలేరియా వ్యాధి ప్లాస్మోడియం పరానజీవి వలన వస్తుందని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయని గూడెం వైద్యాధికారులు ప్రసాద్ , రంజిత్ శ్రావణ్.అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు,జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ తిరుపతయ్య.కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సంపత్ రావు, సంపత్ ,భాస్కర్ హెల్త్ ఎడ్యుకేటర్లు, స్థానిక వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సియస్టీలో ముగిసిన నామినేషన్ల పర్వం.

**- బైలో పై చెయ్యి ఎవరిదో భవిష్యత్తుని ఎత్తుకుంటున్న మూడు జాతీయ పార్టీలు.**

**- బిజెపి అభ్యర్థి వంశా తిలక్ నామినేషన్లలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా నిలిచారు.**

**- కంటోన్మెంట్లో దళితుల విశ్వరూపం చూడండి.**

**- బిజెపి అభ్యర్థి గెలుపు ఖాయం సివిల్ మెంబర్ రామకృష్ణ.**



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) రాష్ట్ర ప్రభుత్వమే కంటోన్మెంట్ కు ఏమీ చేయలేదు స్వతంత్ర అభ్యర్థిగా కంటోన్మెంట్ కు సర్వే సత్యనారాయణ ఏమి చేస్తారని కంటోన్మెంట్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి వంశా తిలక్ ప్రశ్నించారు.యుపిఏ ప్రభుత్వంలో ఎంపీ గా గెలిచి కేంద్ర మంత్రి అయిన సర్వే కంటోన్మెంట్ ప్రజలకు ఏం చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో ఉన్న దళితులు రేపు జరగబోయే ఉప ఎన్నికల్లో అత్యర్థిక మెజారిటీతో విజయం సాధిస్తామని వంశా తిలక్ పేర్కొన్నారు.అలాగే సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వంశ తిలక్ నామినేషన్ దాఖలు చేశారు.భారీ ర్యాలీతో వచ్చిన వంశా తిలక్ కు మద్దతుగా మందకృష్ణ మాదిగ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, బోర్డు సివిల్ మెంబర్ రామకృష్ణ, బిజెపి సీనియర్ నాయకులు భానుక మల్లికార్జున్, బీఎన్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా వంశ తిలక్ మాట్లాడుతూ తన విజయం ఖాయమని తెలిపారు.ముఖ్యంగా బీజేపీ శ్రేణులు కసితో పని చేస్తున్నారని కారణంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుండి పోటీ చేసి రెండవ స్థానంలో నిలచిన శ్రీ గణేష్ తనను చూసే ప్రజలు ఓట్లు వేశారని చెప్పుకుంటున్నారని ఇది బీజేపీ నాయకులను ఆవేదనకు గురిచేసిందని వెల్లడించారు.సర్వే సత్యనారాయణ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడం ఆయన స్థాయికి తగినది కాదని తెలిపారు.మా తల్లిదండ్రులు సదాలక్ష్మి, టీవీ నారయణలు తనకు ఆదర్శమని అనేక సార్లు చెప్పారని ఇప్పుడు ఇలా పోటీ చేయడం సమంజసం కాదని అన్నారు.ఇప్పటికైనా తన నిర్ణయాన్నిపునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షురాలు భానుక నర్మదా, బిజెపి సీనియర్ నాయకులు బాణాల శ్రీనివాస్ రెడ్డి,అజయ్ గౌడ్, స్వరూప కంటోన్మెంట్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ ఇటుక కిషన్ మాదిగ, అజిత్ కళ్యాణ్, సునిల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో హైదరాబాద్ ఢిఫెన్స్ అకాడమి, జూనియర్ కాలేజి విద్యార్థుల ప్రతిభ



హైదరాబాద్(ప్రశ్న న్యూస్) ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో హైదరాబాద్ డిఫెన్స్ అకాడమి, జూనియర్ కాళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి అత్యద్భుతమైన ఫలితాలు సాధించారనీ కళాశాల డైరెక్టర్ డా. రాజ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం కళాశాల ప్రాంగణంలో బాణసంచా పేల్చి సంబురాలు జరుపుకున్నారు. విద్యార్థులు ఇంతటి అద్భుత ఫలితాలను సాధించాడానికి ఉపాధ్యాయుల సమిష్టి కృషి,విద్యార్థులను ప్రోత్సహించడమేనన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో 470 మార్కుల సాధించిన వై.విశేష్ఆర్యన్, డి. ప్రణవ్ రెడ్డి 463, సీహెచ్ .రేవంత్కు 461 మార్కులు సాధించారు. వీరితో పాటు ద్వితీయ సంవత్సరంలో ఎం.పీ.సీలో 973 మార్కులు సాధించిన సాయిచరన్, 963 మార్కులు సాధించిన అరుణ్ కుమార్ తో పాలు పలువురు విద్యార్థులు తమ ప్రతిభ కనబర్చారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించారు. కార్యక్రమంలో ఛైర్మన్ తో పాటు డైరెక్టర్ నవ్యశ్రీ , ఆర్ కే రావు, శ్రీనివాస్, అంజయ్య, స్వర్ణలత, జ్యోతి అద్యపకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

## సర్వత్ర ఆసక్తికరం

## బద్వేలు నియోజవర్గ రాజకీయం

**- ఉప ఎన్నిక తర్వాత అదే కుటుంబానికి చుక్కెదురు**

**- హ్యాట్రిక్ ఇవ్వని బద్వేలు**

**బద్వేలు** బద్వేల్ అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఇందుకు కారణం లేకపోలేదు సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొంది ఉప ఎన్నిక అనివార్యమైతే అనంతరం జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఆ కుటుంబానికి విజయం భరించదు. ఇది బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గ చరి.త్ర బద్వేలు ఎమ్మెల్యేగా మొట్టమొదట 1952లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా వడ్డేమాన్ చిదానందం విజయం సాధించారు. అనంతరం 1963 లో ఉప ఎన్నిక జరిగిన ఆ కుటుంబానికి విజయం రాలే.దు ఆ తరువాత దివంగత మంత్రి వీరారెడ్డి వారసురాలుగా విజయమ్మ ఉప ఎన్నికల్లో విజయం సాధించిన ఆ తర్వాత జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించలేకపోయింది 2021లో బద్వేల్ ఎమ్మెల్యేగా ఉన్న వెంకటసుబ్బయ్య అనారోగ్యంతో మృతి చెందారు ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో ఆయన సతీమణి డాక్టర్ సుధా భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచారు ఇప్పుడు ఆమె వైకాపా అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ప్రస్తుతం వైకాపా పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది ఉప ఎన్నిక అనంతరం జరుగుతున్న ఇప్పటి ఎన్నికల్లో డాక్టర్ సుధా జయం సాధిస్తారా అనేది ప్రశ్నగా మారింది.

## మహిళల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం...

తుగ్గలి మండల పరిధిలోని గల పగిడిరాయి కొత్తూరు గ్రామంలో పత్తికొండ నియోజకవర్గం టీడీపీ,బిజెపి మరియు జనసేన పార్టీ బలపరచిన ఎమ్మెల్యే అభ్యర్థి కేయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు తుగ్గలి మండల తెలుగుదేశం పార్టీ మహిళ మండలి అధ్యక్షురాలు రాతన ఈరమ్మ టిడిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలపై గురువారం రోజున విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ ప్రచారంలో టీడీపీ మ్యానిఫెస్టోలో పథకాల గురించి ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆమె గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది. కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర భవిష్యత్తు మారుతుందని ఆమె ప్రజలకు తెలియజేశారు. సూపర్ సెక్స్ పథకాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఆమె ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమం లో గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తికోసం గొడ్డలితో దాడి

### - తృటిలో తప్పిన ప్రమాదం



**ధర్పల్లి(ప్రశ్నన్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం గోవింద్ పల్లి లో దొడ్డనక గోపి అనే వ్యక్తికి భూ విషయంలో గతంలో గొడవలు ఉన్నాయి ఈ దొడ్డనక గోపి గతంలో ఫిర్యాదురాలి అన్న రాజేశ్వర్ ను కట్టేతో దాడి చేయగా పోలీస్ కేసు కూడా అయినది ఆట్టి విష యాన్ని మనసులో పెట్టుకున్న గోపి తరచూ ఫిర్యాదురాలు కుటుంబంతో గొడవ పడేవాడు ఎలాగైనా వీరిని చంపి అట్టి భూమిని దక్కించుకుంటానని పలుమార్లు అనేవాడు అయితే గోపి తనకు ఫిర్యాదురాలి కుటుంబం వల్ల ఆస్తి నష్టం జరిగిందంటూ గోడ ప్రతులను గ్రామంలో అతికించినాడు ఈ విషయం మాట్లాడడానికి శంకర్ హెూటల్ వద్దకు ఫిర్యాదురాలు ఆమె భర్త , ఆమె అమ్మ సుగుణ కలిసి గోపిని ప్రశ్నించగా గోపి తన వద్ద ఉన్న గొడ్డలితో ఫిర్యాదురాలని నరుకుటకు రాగా అడ్డం వచ్చిన ఫిర్యాదురాలి అమ్మను చాతి భాగంలో నరికినాడు . ఫిర్యాదురాలు అమ్మను వెంటనే చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించి, గోపి పై తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన యస్ ఐ విక్రమ్.

## తాటి ముంజలు తింటే తాతల తరాల నాటి రోగాలు కూడా నయమైతయి



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం లో కాయా కష్టం చేసుకుని ఎంతో కొంత ఆదాయంతో బతికే సామాన్య మధ్యతరగతి కుటుంబాలు ఉన్నాయి.వారు రోజువారి గా కూలి చేసుకుంటూ అప్పుడప్పుడు విశ్రాంతి కొరకు చేండ్ల మీద వాగు దగ్గర ఉన్న తాటి చెట్ల కల్లును తాగి సేద తీరుతూ ఉంటారు. అందులో భాగంగానే కొందరు కళ్ళు తాగు తారు కానీ క్యాన్సర్ కు మందుగా కూడా తాటి కళ్ళు ఇస్తుంటారు. ఈ మధ్య క్యాన్సర్ మందు కొరకు తాటికల్లు తాగుతున్నారని తెలిసింది అలాంటి వాటి తాటి చెట్టుకు పుట్టినటువంటి తాటి ముంజలను తింటూఉంటారు. సంవత్సరం ఇంకొకసారి వస్తున్నా ఈ రకం ముంజలను ప్రతి ఒక్కరు తిని క్యాన్సర్ రోగమే కాకుండా ఉంటుందన్నారు అనాలి ఇతర 14 రకాల రోగాలు దరి చేరవని అంటున్నారు. వాటి కొరకు తాటి చెట్లు ఎక్కిడం కూడా ఒక కల ఎందుకంటే తాటి చెట్టు ఎక్కుతూ ఉండగా ఏమైనా కాలు చేతు జారితే జీవితం తల క్రిందులైతది వారు శ్రద్ధగా చెట్లను నైపుణ్యంతో ఎక్కి బీసీ గొబ్బలను కిందికి దించి ఇస్తారు అలాగే కాకుండా తాటి ముంజల కొరకు కూడా కొందరు ముందుగా అడిగితే గీత కార్మికులచే తాటి కాయలను కోసి వాటి ముంజలు తీసేస్తే ఇంటికి తీసుకెళ్లి తినేవారు ఎందరో ఉన్నారు. చాలీచాలని జీతం ఆదాయంతో బతుకుతున్నారు ఈ ప్రభుత్వాలు గీతా కార్మికుల కొరకు నిధి ఏర్పాటు చేసి వారి జీవితాలకు ఆధారం ఇవ్వాలని వారు వేడుకుంటున్నారు.

## తాగుడుకు బానిసై మద్యానికి డబ్బులు లేక ఆత్మహత్య చేసుకున్న యువకుడు



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ దుబ్బాక గ్రామానికి చెందిన గాడుదుల గంగాధర్ 25 సం. రోజు కూలి చేసుకుంటూ వచ్చిన డబ్బులతో మద్యం తాగేవాడు తాగవద్దని ఎన్నిసార్లు చెప్పినా అతను మారలేదు. తాగుడి కి బానిసై జీవితంపై విరక్తి చెంది నిన్నరాత్రి సుమారు 9:30 లకు ఇంట్లో దూలానికి నైలను త్రాడుతో ఉరివేసుకొని చనిపోయినాడు. ఇట్టి సమాచారం అందుకున్న ధర్పల్లి పోలీసులు హుటాహుటిన దుబ్బాక చేరుకొని . ఇట్టి విషయంపై ఫిర్యాదురాలు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు ధర్పల్లి ఎస్సై విక్రం తెలిపారు

## తన భర్త మృతికి కారణమైన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి గుర్రాల శ్యామల





**సిరికొండ(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా సిరికొండ మండల్ గడ్కోల్ గ్రామంలో గుర్రాల రవీందర్ ను అదే గ్రామానికి చెందిన మల్కి లలిత రెండో భార్య బంధువులు చితక బాదడంతో మనస్థాపానికి గురైన గుర్రాల రవీందర్ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడడం జరిగింది. పోస్టుమార్టం తరువాత గుర్రాల రవీందర్ మృతదేహాన్ని తన మొదటి భార్య గుర్రాల శ్యామల తన భర్త మృతికి కారణమైన మల్కి లలిత ఇంటి వద్ద మృతదేహాన్ని నాలుగు గంటల పాటు ఉంచి ధర్నా నిర్వహించారు.తనకు న్యాయం జరిగే వరకూ మృతదేహాన్ని తీసేది లేదని మృతుడి భార్య బంధువులు బయటయించారు. స్థానిక పోలీసులు ఎంత సముదాయించిన మాట వినకపోవడంతో విషయం తెలుసుకున్న నిజామాబాద్ ఏసీపి రాజ వెంకట్ రెడ్డి మృతుడి భార్యని బంధువులను సమదానించి మృతికి కారణమైన వ్యక్తులకు శిక్ష పడేలా న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో మృతదేహాన్ని దహన సంస్కారాలకు తరలించారు.

# ఫిట్మెంట్ 40 శాతంపైగా ఇవ్వాలి

**- పీఆర్సీ చైర్మన్ కు నివేదించిన పెన్షనర్ల అసోసియేషన్**

**జగిత్యాల** పీఆర్సీ కమిషనర్ తో తమ తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో చర్చించిన పెన్షనర్ల ప్రయోజన విషయాలను ఆ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ సంఘ ప్రతినిధులకు వివరించారు.గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.40 శాతం పైగా ఫిట్మెంట్ ఇవ్వడానికి ప్రభుత్వంనకు సిఫార్సు చేయాలని ,పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా విద్య,వైద్యం, వంటి అత్యవసర ఖర్చులను దృష్టిలో ఉంచుకొని 2023 జులై నుండి పెండింగులో ఉన్న మూడు డి.ఏ.లు కలిపి మొత్తం 44 శాతం ఫిట్మెంట్ కు తగ్గ కుండా సిఫార్సు చేయాలని కోరామన్నారు.అదేవిదంగా అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యసేవలు అందించాల్సిన అవసరం పై,పెన్షన్ కమ్యూటేషన్ సైతం 15 ఏళ్లనుండి 12 ఏళ్లకు తగ్గించాలని సిఫార్సు చేయాలన్నాము.కనీస పెన్షన్ రూ.30 వేలు ,అంత్యక్రియల ఖర్చులు రూ.60 వేలకు పెంచాలని,వైద్యభత్యం రూ.600 నుంచి రూ.6 వేలకు పెంచాలని,65 ఏళ్ళకే క్వాంటం పెన్షన్ మంజూరు,గ్రాట్యుటీ రూ.30 లక్షలకు పెంచాలని, అన్ని జిల్లా కేంద్రాల్లో వెల్ నెస్ సెంటర్స్ ఏర్పాటు చేయాలని,అన్ని జిల్లా కేంద్రాల్లో టీ ఉద్యోగుల జేఏసి,ప్రభుత్వ గుర్తింపు పొందిన తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా శాఖలకు ప్రభుత్వ మే భవనాలు నిర్మించి ఇవ్వాలని తదితర పలు అంశాలపై చర్చించగా పీ ఆర్.సి.కమిషనర్ శివశంకర్ సానుకూలంగా స్పందించి నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెలుముల ప్రకాష్ రావు,ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిలు పి.ఆశోక్ రావు, సత్యనారాయణ,మహిళా కార్యదర్శిలు కరుణ,విజయ క్ష్మి,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శిజీ.రాజ్ మోహన్,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,మల్యాల్ అధ్యక్షుడు ఎండి.యాకూబ్, వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కోలాహలంగా కొట్టు నామినేషన్

**- విజయ యాత్రను తలపించిన భారీ ర్యాలీ**

**- జనం మధ్యలో నుంచి కాలినడకన ముందుకు సాగిన వైనం**



**తాడేపల్లిగూడెం** వేలాదిమంది వెంట రాగా జనం మధ్యలో నుంచి కాలినడకన ముందుకు సాగి నామినేషన్ కార్యక్రమానికి తరలి వెళ్లారు అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ. ఆయన ఇంటి నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు వేలాది మందితో సాగిన ఈ మహా ర్యాలీ విజయ యాత్రను తలపించింది. ఇసుక వేస్తే రాలనంతగా జనంతో రహదారులన్నీ క్రిక్కిరిసిపోయాయి. గురువారం మధ్యాహ్నం 12:30 గంటల సమయానికి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణ తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి కే. చెన్నయ్య కు అందజేశారు. కొట్టు నామినేషన్ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలు, వార్డుల నుంచి ప్రజలు తండోపతండాలుగా ఉదయం 9 గంటల సమయానికే పార్టీ కార్యాలయానికి చేరుకోవడం మొదలైంది. మోటార్ సైకిళ్లు, ఆటోలు, కార్లు, వ్యాన్ల పై భారీగా జనం తరలివచ్చారు. వైఎస్ఆర్సిపి జెండాలను చేతపట్టుకుని యువకులు కేరింతలు కొట్టి డాన్సులు వేశారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా కొట్టు నామినేషన్ కార్యక్రమానికి ఉరకలు వేసుకుంటూ ఉవ్వెత్తున తరలి వచ్చారు. ఉదయం 10:30 గంటలు సమయం అయ్యేసరికి పార్టీ కార్యాలయం, మంత్రి నివాసం ప్రాంతమైన గీతా మందిరం రోడ్డు, పవన్ మెస్ రోడ్డు, కొండయ్య చెరువు రోడ్డు, కోదండ రామాలయం గుడి వైపు రోడ్డు ఇలా నాలుగు వైపులా రోడ్లు జనంతో నిండిపోయాయి. మనిషి నడిచి వెళ్లేందుకు కూడా వీలులేనంతగా జనం పోటెత్తారు. సరిగ్గా 11:30 గంటల సమయానికి మంత్రి కొట్టు ఇంట్లో నుంచి నామినేషన్ కార్యక్రమానికి బయలుదేరేందుకు బయటకు వచ్చారు. ఆ సమయంలో జనం ఆయనకు పూలమాలలు వేయడానికి, పుష్పగుచ్చాలు అందించడానికి, మెడలో కండువాలు వేయడానికి, ఆయనతో కరచాలనానికి విపరీతంగా పోటీపడ్డారు. దాంతో ఆయనను ముందుకు తీసుకురావడానికి భద్రత సిబ్బంది చాలా శ్రమించవలసి వచ్చింది. వేలాదిమంది జనం మధ్యలో నుంచి అందరికీ నమస్కరిస్తూ కొట్టు కాలినడకన ముందుకు సాగారు. కొన్ని వేల అడుగులు ఆయన వెంట ముందుకు కదిలాయి. కనుచూపుమేరలో జనమే జనం. ఆ జనం మధ్యలో నుంచి కొట్టు ముందుకు సాగగా ఆయనకు వెనకా ముందు కూడా వేలాది మంది జనం అనుసరించడంతో మహా ర్యాలీగా ముందుకు వెళ్లారు. ఈ దృశ్యం చేసిన ప్రతి ఒక్కరికి నామినేషన్ రోజే విజయ యాత్రను తలపించింది. ఈ కార్యక్రమంలో నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల, ఏపీ స్టేట్ ఆక్వా డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ వడ్డి రఘురాం నాయుడు, మాజీ ఎమ్మెల్యేలు ఈలి నాని, పసల కనక సుందరరావు, కొట్టు మురళి, కొట్టు విశాల్, కొట్టు బాల రాజేష్, కొట్టు నాగేంద్ర, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, సొసైటీల చైర్మన్లు, డైరెక్టర్లు, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డుల ఇన్చార్జిలు, దేవస్థానాలు, కార్పొరేషన్ల డైరెక్టర్లు, వార్డుల ఇన్చార్జిలు, పార్టీ ప్రెసిడెంట్లు, మహిళా ప్రెసిడెంట్లు, యూత్ ప్రెసిడెంట్లు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తోపాటు వేలాదిమంది ప్రజలు పాల్గొన్నారు.

# కోదాడ మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

**- ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టడంతో ఆరుగురు మృతి**

**కోదాడ :** సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలో గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. శ్రీరంగాపురం గ్రామం శివారులో జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టడంతో ఆరుగురు మృతి చెందారు.

ఈ ప్రమాదంలో గాయపడిన ఇద్దరిని ఆస్పత్రికి తరలించారు. చిన్నారికి చెవులు కుట్టించేందుకు కారులో ఎనిమిది మంది హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదం నుంచి ముగ్గురు చిన్నారులు సురక్షితంగా భయటపడ్డారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్రేన్ సహాయంతో వాహనాలను పక్కకు తొలగించారు. మృతులు ఖమ్మం జిల్లా బోనకల్ (మం) గోవిందపురం గ్రామం, కోదాడ (మం) చిమిరాల గ్రామం వాసులుగా గుర్తించారు. మృతులు జల్ల శ్రీకాంత్, మాణిక్యమ్మ, చందర్ రావు, క్రిష్ణ రావు, స్వర్ణ, లాస్యగా గుర్తించారు.

# వీళ్లా వైఎస్సార్ వారసులు.?

రాష్ట్రాన్ని విడగొట్టిన కాంగ్రెస్‌కు ఎవరైనా ఓటేస్తారా? అన్నారు. హోదాను తుంగలో తొక్కిన కాంగ్రెస్‌కు ఎవరైనా ఓటేస్తారా? నోటాకు వచ్చినన్ని ఓటర్లు రాని కాంగ్రెస్‌కు ఎవరైనా ఓటేస్తారా? అంటూ ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే బాబుకి ఓటేసినట్లు కాదా? మన ఓట్లు చీలిస్తే చంద్రబాబుకు, బీజేపీకి లాభమా? కాదా? అన్నారు. కరువు ప్రాంతంగా ఉన్న పులివెందులకు కృష్ణా జలాలు వస్తున్నాయని.. తన తండ్రి, ఆ మహానేత దివంగత నేత వైఎస్సార్ వల్లే ఈ అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు జగన్. పులివెందుల కల్చర్, కడప కల్చర్, రాయలసీమ కల్చర్ అంటూ 'మనపై' వేలెత్తి చూపిస్తున్నారన్నారు. మంచి మనసు, బెదిరింపులకు లొంగకపోవడం ఇక్కడి కల్చర్ టీడీపీ మాఫియా, నాలుగు దశాబ్దాల దుర్మార్గాన్ని ఎదురించింది పులివెందుల బిడ్డే అన్నారు. పులివెందుల తన ప్రాణమని పులివెందుల అంటే అభివృద్ధి, నమ్మకం, ఒక సక్సెస్ స్టోరీ అన్నారు. ఈ అభివృద్ధికి కారణం వైఎస్సార్ ఆయన బాటలో మరో రెండు అడుగులు ముందుకు వేసింది ఈ ప్రభుత్వమన్నారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం

**- మన ఆరోగ్యం మన చేతుల్లోనే అవగాహన తప్పనిసరి - జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డా. పుష్పాల శ్రీధర్**



**జగిత్యాల :** వ్యాధులు ప్రబలకుండా ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా వైద్యాధికారి పుప్పాల శ్రీధర్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.. ప్రపంచ మలేరియా దినోత్సవం -2024 పురస్కరించు కొని గురువారం స్థానిక మోతేవాడ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి కీటక జనిత వ్యాధుల నియంత్రణ విభాగం, పట్టణ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు సిబ్బందితో కలిసి పాత బస్ స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మోతేవాడ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా వైద్యాధికారి పుప్పాల శ్రీధర్ మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్నారు. దోమ కాటు ద్వారా మలేరియా, డెంగూ, చికెన్ గున్యా, బోదకాలు మరియు మెదడు వాపు వంటి వ్యాధులు వచ్చి సామాజికంగా ఆర్థికంగా ప్రాణనష్టం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్నిశాఖల వారు కలిసి కట్టుగా పని చేసి దోమలను నివారించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా కీటక జనిత వ్యాధుల నివారణకు ముందు జాగ్రత్త చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఇంటింటా సర్వే ద్వారా బాధితులను గుర్తించి రక్త నమోనాలు సేకరించడంతోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేయాలని సూచించారు. జిల్లాలో కేసులు ఎక్కువగా గుర్తించిన సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా వైద్యాధికారి అన్నారు. ప్రభుత్వ చర్యల వల్ల గడిచిన రెండేళ్ల కాలంలో మలేరియా బాధితుల సంఖ్య తగ్గుముఖం పట్టిందన్నారు. అయినా కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.వారం రోజుల నిల్వ వున్న నీటిలో దోమలు వృద్ధి చెందుతాయి, కాబట్టి ప్రతి ఒక్కరు ఇండ్ల ఆవరణలో, చుట్టుప్రక్కల ప్రాంతాలలో నీరు నిల్వ లేకుండా చూడాలి. ఈ భాద్యత పూర్తిగా ప్రజలదే అని తెలిపారు. ప్రతి మంగళవారం మరియు శుక్రవారం డ్రై డే పాటించి నీటి నిల్వలు అన్నింటిని శుభ్రపరచి ఆరబెట్టి తిరిగి నింపుకోవాలని, నిలువ వున్న మురుగు నీటి గుంతల్లో కిరోసిన్ లేదా వాడిన ఆయిల్ గాని చల్లడం ద్వారా లార్వా దశలో ఉన్న క్రిమికీటకాలను నివారించ వచ్చునని అన్నారు. ఓవర్హెడ్ ట్యాంకులపై మూతలు పెట్టవలేనని, పనికిరాని వస్తువులు వాడిన టైర్లు, కొబ్బరి బోండాలు, రోల్లు, కూలర్లు, సీసాలు మొదలగు వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. దోమలు కుట్టకుండా కిటికీలకు, బయట తలుపులకు దోమలు రాకుండా మెష్ ఏర్పాటు చేసుకోవలెనని, వ్యక్తిగత రక్షణకు, కాయిల్స్ వాడాలన్నారు. శరీరాన్ని పూర్తిగా కప్పివుంచే వస్త్రాలను వాడాలని, ఇంటి బయటగాని, లోపల నిద్రించునప్పుడు తప్పని సరిగా దోమతెరలు వాడవలేనని తెలిపారు. దోమల నివారణ ప్రతి ఒక్కరి బాద్యత అని, ప్రతి కుటుంబం వారి వారి పరిధిలో దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఇంటి లోపల మరియు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి మంగళవారం మరియు శుక్రవారం డ్రైడేగా పాటిస్తే ఇంటి లోపలగాని, ఇంటి పరిసరాలలో గాని దోమలు తయారు కాకుండా ఉండడానికి చర్యలు తీసుకోవడం వలన దోమల అభివృద్ధిని పూర్తిగా నివారించ వచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డీఎంహెచ్ వో, జిల్లా మలేరియా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్, జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆకుల శ్రీనివాస్, డాక్టర్ జైపాల్ రెడ్డి, వైద్యాధికారులు డా.స్వాతి, డా.సంతోష్, డా.చైతన్య రాణి, జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి సత్యనారాయణ, సబ్ యూనిట్ అధికారి శ్రీధర్, సూపర్వైజర్లు మురళి, శ్యాం, వేణుగోపాల్, మధుకర్, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పెన్షన్ రూ. 4 వేలు చేస్తానని ఓట్లేయించుకున్నారు

**- ఇప్పటి వరకు రుణమాఫీ చేయలేదు**

**- దేశంలో పేద ప్రజలను వంచించిన పార్టీ కాంగ్రెస్**



**సిద్దిపేట :** రూ.2 వేలుగా ఉన్న పెన్షన్‌ను ఓట్ల కోసం రూ.4 వేలు చేస్తానని చెప్పి? ఓట్లేయించుకున్న తర్వాత హామీ నెరవేర్చకుండా? ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డి చేసింది నయవంచన' అని మెదక్ లోక్ సభ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేటలో గురువారం నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఈరోజు గాంధీ భవన్‌లో 'నయవంచన' అంటూ బోర్డు పెట్టుకొని రేవంత్ రెడ్డి బిజెపిపై విమర్శలు గుప్పించాడని? కానీ నయవంచన పదానికి పర్యాయపదమే 'కాంగ్రెస్' అన్నారు. ప్రజలను మోసం చేసిన మీది నయవంచన కాదా? అన్నారు.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశంలోని మెజార్టీ ప్రజలను వంచించింది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. భారత్‌లో ఇద్దరు ప్రధానులు? ఇద్దరు, రెండు జెండాలు ఉంటాయని చెప్పి మోసం చేసింది కాంగ్రెస్ అన్నారు. 'నేను సిద్దిపేట గడ్డమీది నుంచి రేవంత్ రెడ్డిని అడుగుతున్నా? డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తానని చెప్పావు? కానీ అయిందా? ఇప్పటి వరకు కాలేదు. దీనినే నయవంచన అంటారు. రేవంత్ రెడ్డి సీఎంగా ప్రమాణం చేసి నాలుగు నెలలు అయినా రుణమాఫీ చేయలేదు చూడు.. దీనిని నయవంచన అంటారు రేవంత్ రెడ్డిగారు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. వేల పెన్షన్ ఇస్తానని ఇప్పటికీ ఇవ్వలేదని? దీనినే నయవంచన అంటారన్నారు. ఈ దేశంలో పేద ప్రజలను వంచించిన పార్టీ కాంగ్రెస్ అని మండిపడ్డారు.పేదింటి ఆడబిడ్డకు రూ. 2500 ఇస్తామని చెప్పారు? ఈరోజు వరకు దానిని ఇవ్వలేదని, ఇదే నయవంచన అని ఎద్దేవా చేశారు. బిజెపి మాత్రం ప్రజలను ఎప్పుడూ మోసం చేయలేదన్నారు. కాంగ్రెస్ మాట్లాడితే హామీ అంటారని? కానీ మోడీ మాత్రం గ్యారెంటీ అంటారని పేర్కొన్నారు.ఇటీవల రేవంత్ రెడ్డి మెదక్ వచ్చినప్పుడు ఏదిపడితే అదే మాట్లాడారని మండిపడ్డారు. తనకు ఇక్కడ గడీలు ఉన్నాయని రేవంత్ రెడ్డి విమర్శించారని? కానీ మా అమ్మానాన్న ఉండే గడీలను రేవంత్ రెడ్డి పేరిట రాసిచ్చేందుకు సిద్ధమని తాను అప్పుడే చెప్పానన్నారు.

రైతువేదిక, వైకంఠధామం? ఇలా అన్నింటికి డబ్బులు ఇచ్చింది మోడీయే అన్నారు. మోసం, నయవంచనకు పర్యాయపదం కాంగ్రెస్ అన్నారు. మెదక్‌లో తన గెలుపును ఆపేందుకు రేవంత్ రెడ్డి, హరీశ్ రావులు ఒక్కటై విమానాల్లో కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. వారి కుట్రలను తిప్పికొట్టాలని ప్రజలను కోరారు. మెదక్ జిల్లాకు మోదీ ఏం చేశారో చెప్పేందుకు తాను సిద్ధమన్నారు. అంతేకాదు మోడీ ఇచ్చిన నిధులకు సంబంధించి తాను పుస్తకాన్ని టైప్ చేయించి సీఎం రేవంత్ రెడ్డికి పోస్ట్ చేశానన్నారు.

## జహీరాబాద్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా కోవూరి సత్యనారాయణ గౌడ్ నామినేషన్

**సంగారెడ్డి :** జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థిగా న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ నామినేషన్ వేసారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల అధికారి వల్లూరు క్రాంతి కి రెండు సెట్ల నామినేషన్ పత్రాలను సమర్పించారు. తదనంతరం జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల అధికారి ప్రతిజ్ఞ చేయించారని తెలియజేశారు.ఈ తరుణంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రాంగణంలో మీడియా సమక్షంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల ఢిల్లీలో ఎన్నో ధర్నాలు నిర్వహించిన అట్టి ధర్నాలకు మద్దతు పలకనటువంటి తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపీలుగా గెలిచిన గత నాయకులు మద్దతు ఇవ్వక పోవడం ఎంతో సిగ్గు చేయటు అని భావించి ఇలాంటి వారిని పార్లమెంట్ లోకి పంపిస్తే వాళ్ల ఆస్తులను కూడ పెట్టుకోవడానికి మాత్రమే పనికొస్తారు కానీ ప్రజా సమస్యలను పరిష్కరించడానికి పనికిరారని అన్నారు. ఇలాంటి నాయకులకు జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా జహీరాబాద్ పార్లమెంట్ ప్రజాక్షేత్రం కొత్త మార్పు కోరుకుంటూ స్వతంత్ర అభ్యర్థిగా న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ ని గెలిపిస్తారని అందుకు ఈ ప్రజాక్షేతానికి సేవ చేసుకుంటూ ప్రజాక్షేత్రంలో ప్రజలతో మమేకమై ఉంటూ ప్రజా సమస్యలను తీరుస్తానని తెలియజేశారు. నామినేషన్ ప్రక్రియలో పాల్గొన్న మానయ్య, నర్సింలు, మాధవి పద్మ, సుజాత మరియు జహీరాబాద్ పార్లమెంట్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**విజయవాడ** కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలం చాగంటిపాడు పిల్లి వాని లంక కృష్ణా నది పాయలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం అయింది. సుమారు 35 నుంచి 40 సంవత్సరాల వయసు ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. సుమారు పది రోజులు క్రితం చనిపోయి ఉండొచ్చని పోలీసులు అనుమానం. మృతుడి వంటిపై దుస్తులు లేవు. మృతుడి సమీపంలో లుంగి, చెప్పులు ఉన్నట్లు గమనించారు. అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వర్ధన్నపేట మండల కేంద్ర సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

**- బైక్‌ను ప్రైవేటు బస్సు ఢీకొట్టడంతో నలుగురు యువకులు ఘటనా స్థలంలోనే**

**- ఎదురెదురుగా ఢీకొనడంతో 50 మీటర్ల దూరంలో పడిపోయిన మృతదేహాలు**

**వర్ధన్నపేట :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్ర సమీపంలో బుధవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆకేరు వాగు వంతెన వద్ద వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై బైక్‌ను ప్రైవేటు బస్సు ఢీకొట్టడంతో నలుగురు యువకులు ఘటనా స్థలంలోనే చనిపోయారు. అతివేగంగా వచ్చి రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో 50 మీటర్ల దూరంలో మృతదేహాలు పడిపోయాయి. ఇల్లందు గ్రామానికి చెందిన వరుణ్ తేజ్, సిద్ధు, అనిల్ కుమార్, వర్ధన్నపేటకు చెందిన గణేశ్‌లు కలిసి ఒకే బైక్‌పై ఇల్లందు నుంచి వర్ధన్నపేటకు వెళు ్తండగా వారి వాహనాన్ని ప్రైవేటు బస్సు ఢీకొట్టింది. దీంతో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రైవేటు బస్సు హనుమకొండ జిల్లాలో ఎన్నికల ప్రచారానికి వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గణేశ్ ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణుడు కావడంతో తన స్నేహితులకు దావత్ ఇచ్చి ఇంటికి వస్తుండగా



# హైదరాబాద్ మెట్రోకు హైకోర్టు నోటీసులు

ఓ వ్యక్తి హైకోర్టుకు రాసిన లేఖను ప్రజాప్రయోజనవ్యాజ్యంగా స్వీకరించిన హైకోర్టు ఈ మేరకు నోటీసులిచ్చింది. వివరాల్లోకి వెళితే సికింద్రాబాద్ సమీపంలోని బోయిగూడ మెట్రో పిల్లర్ బి1006 వద్ద రైల్వే ట్రాక్ వంపు వద్ద మితిమీరిన శబ్దం వస్తోందని శబ్ద నియంత్రణ చర్యలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేయాలని డాక్టర్ హనుమన్లు అనే వ్యక్తి హైకోర్టుకు లేఖ రాశారు. పరిమితికి మించి వస్తున్న రైలు శబ్దం అసౌకర్యంగా ఉందని వినికిడి సమస్యలతో పాటు బీపీ, గుండెపోటు వంటి జబ్బులకు అవకాశం ఉందని లేఖలో వెల్లడించారు. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986, పొల్యూషన్ కంట్రోల్ నిబంధనల ప్రకారం అధిక శబ్దం హార్మోన్ల సమతౌల్యతను దెబ్బతీస్తుందని హనుమన్లు లేఖలో పేర్కొన్నారు. మెట్రో రైల్వే బృందం ఇటీవల బోయిగూడ, జూబ్లీహిల్స్ బస్‌స్టేషన్, ఎంజీ బస్‌స్టేషన్‌ల వద్ద మెట్రో రైలు వెళుతున్నప్పుడు శబ్దాన్ని రికార్డు చేసిందన్నారు. ఎంఎన్‌కె విఠల్ అపార్ట్‌మెంట్ వద్ద ట్రైన్ వెళుతున్నప్పుడు ధ్వని తీవ్రత 80 డెసిబుల్స్ ఉందని చెప్పారు. మెట్రో నగరాలైన బెంగళూరు, నోయిడా, ముంబయి, చెన్నై, నాగ్‌పూర్, కోల్‌కతాల్లో సౌండ్ పొల్యూషన్ నిరోధించేలా సోలార్ ఎలక్ట్రిక్ ప్లేట్స్ ఏర్పాటు చేశారన్నారు. ఇక్కడ కూడా అలాంటి ఏర్పాట్లు చేసి ధ్వని కాలుష్యాన్ని నియంత్రించడంతోపాటు విద్యుదుత్పత్తి చేపట్టాలన్నారు. హనుమన్లు రాసిన ఈ లేఖను ప్రజాప్రయోజన వ్యాజ్యంగా హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.అనిల్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రతివాదులైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హైదరాబాద్ ముఖ్యకార్యదర్శి, తెలంగాణ డీజీపీ, నగర పోలీసు కమిషనర్, మెట్రో రైలు ఎండీ, మెట్రోరైల్ డిప్యూటీ చీఫ్ ఇంజనీర్లకు నోటీసులు జారీ చేసింది. పిటిషన్‌పై కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.

# సీఎం టార్గెట్‌గా తెలంగాణ రాజకీయం

బండి సంజయ్, లక్ష్మణ్, డీకే అరుణ, ఏలేటి మహేశ్వరరెడ్డి, రఘునందనరావులు ప్రతిరోజు రేవంత్ ను టార్గెట్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించడం కంటే రేవంత్ ను టార్గెట్ చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీని ఓడించాలనుకుంటున్నారు.

## ప్రత్యర్థులు ఊహించనంతగా రేవంత్ బలపడ్డారా ?

రేవంత్ రెడ్డిని రెండు ప్రధాన పార్టీలు టార్గెట్ చేస్తున్నాయంటే ఆయన బలం పెరిగిందనే అర్థం. నిజానికి కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేయాలి. ఆ పార్టీపై వ్యతిరేకత పెంచాలి. కానీ రేవంత్ రెడ్డిపై వ్యతిరేకత పెంచితే చాలని విజయం వస్తుందని ఓటర్లు మారిపోతారని బీఆర్ఎస్, బీజేపీ అనుకుంటున్నాయి. ఆయన ముఖ్యమంత్రి కాబట్టి ఆయనను టార్గెట్ చేస్తున్నారని అనుకోవడానికి లేదు. రేవంత్ రెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం విస్తృతంగా శ్రమిస్తున్నారు. ఓ వైపు పీసీసీ చీఫ్ గా మరో వైపు సీఎంగా రెండు బాధ్యతల్ని నిర్వర్తిస్తున్నారు. కింది నుంచి ఎదిగిన రేవంత్ రెడ్డికి ఆ సామర్థ్యం ఉంది. కష్టపడి అనేకమంది ప్రత్యర్థులను ఎదుర్కొని చాకచక్యంతో సందర్భానికి తగ్గ నిర్ణయాలు తీసుకుని ఉన్నత స్థానానికి ఎదిగారు రేవంత్‌రెడ్డి. గ్రూపులకు నిలయమైన కాంగ్రెస్ లో చేరిన కొద్ది కాలంలోనే ముఖ్యమంత్రి అయ్యారు. చెప్పదలచుకున్నది సూటిగా సుత్తిలేకుండా చెప్పటం, విషయ పరిజ్ఞానం ఉండటం, జనాలకు అర్థమయ్యేట్టు వాగ్ధాటి ఉండటం రేవంత్ స్టైల్. అందుకే ఆయన ప్రజల్లో తిరుగులేని నేతగా ఎదుగుతున్నారు.

## కాంగ్రెస్ కన్నా ఎదిగారా.?

తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పై ప్రజల్లో ఆదరణ ఉన్నా ఏకతాటిపైకి నడిపించే నాయకుడు లేకపోవడం వల్లనే రెండు సార్లు ఓడిపోయిందన్న అభిప్రాయం ఉంది. మూడో సారి ఎన్నికలు జరిగేనాటికి ఆ లోటును రేవంత్ రెడ్డి తీర్చేశారు. తనకు పీసీసీ చీఫ్ పోస్టు ఇవ్వడంపై పార్టీలో వ్యతిరేకత వచ్చినా ఆయన సమన్వయంతో సరి చేసుకున్నారు. ముఖ్యమంత్రి పదవి వచ్చినప్పుడు కూడా ఆయన అంతే అందర్నీ కలుపుకుని వెళ్లారు. ఇప్పుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి నేతలు కూడా ఆయన పదేళ్లూ సీఎంగా ఉంటారని చెబుతున్నారు. రేవంత్ రెడ్డి ఇక్కడే చాణక్యం చూపిస్తూ ఉంటారు. నల్గొండ పర్యటనకు వెళ్లి.. కోమటిరెడ్డికి కూడా ముఖ్యమంత్రి అయ్యే అర్హత ఉందని చెబుతూ ఉంటారు. ఇలా నొప్పింపక తానొవ్వక అన్న పద్దతిలో రేవంత్ రెడ్డి పార్టీలో పట్టు పెంచుకుంటూ ప్రజల్లో పలుకుబడి పెంచుకుంటూ ఇతర పార్టీలకు ప్రధాన ప్రత్యర్థిగా మారారు.

## పదికిపైగా పార్లమెంట్ సీట్లు గెలిపిస్తే రేవంత్ ఇమేజ్ మరింత బలోపేతం

రేవంత్ ప్రభుత్వం ఆరు నెల్లో కూలిపోతుందని ఒకరు, లోక్ సభ ఎన్నిక లవుతూనే రేవంత్ పతనం మొదలవుతుందని మరొకరు, ఒక ఏడాది కంటే రేవంత్ ప్రభుత్వం కొనసాగదని ఇంకొకరు రేవంత్ పతనం కాంక్షిస్తున్నారు. రేవంత్ అంతకు మించి కొనసాగితే తమ ఉనికి ప్రశ్నార్థకమవుతుందని వీళ్లంతా భయపడుతున్నారన్న కాంగ్రెస్ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. బీజేపీ నేతలు కిషన్, బండి, రఘునందన్ ఇలా ప్రతిఒక్కరు ప్రతిరోజు రేవంత్ జపమే చేస్తున్నారు. తమ ఆరోపణలు, విమర్శలన్నింటిని రేవంత్ ప్రధానంగానే చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందని, పార్టీని రేవంత్ చీల్చేస్తాడని, రేవంత్ తెలంగాణా షిండే అయిపోతాడని కాంగ్రెస్ లో ఆయనపై నమ్మకం తగ్గించే వ్యూహం అమలు చేస్తున్నారు. వీరు ఎన్ని చేసినా రేవంత్ తనదైన శైలిలో ప్రచారం చేసుకుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పది కిపైగా పార్లమెంట్ స్థానాల్లో గెలిపిస్తే రేవంత్ ఇమేజ్ మరింత పెరుగుతుంది. అప్పుడు మరింత ఎక్కువగా రేవంత్ వర్సెస్ ఇతర పార్టీలు అన్నట్లుగానే రాజకీయం మారుతుంది. రేవంత్ నీడలోనే కాంగ్రెస్ ఉండిపోతుంది.

# ప్రధాని మోదీ, రాహుల్ గాంధీలకు ఈసీ షాక్

అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కు ఏప్రిల్ 29 సోమవారం ఉదయం 11 గంటల లోపు సమాధానమివ్వాలని పేర్కొంది. ఈ ఉదయం ఎన్నికల కమిషన్ విడుదల చేసిన రెండు పేజీల ప్రకటనలో రెండు పార్టీలకు సంబంధించి స్టార్ క్యాంపెయినర్ లు చేసిన వ్యాఖ్యల పైన ఈసీ వివరణ కోరింది.బీజేపీ మరియు కాంగ్రెస్ పార్టీల ప్రచారాలు మతం, కులం, సంఘం లేదా భాష ఆధారంగా ద్వేషం మరియు విభజనకు కారణమవుతున్నాయని, విద్వేష ప్రసంగాలతో ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించకుండా పార్టీ అధ్యక్షులు జాగ్రత్త వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంది. ఎన్నికల్లో పోటీ చేస్తున్న వారి, స్టార్ క్యాంపెయినర్ ల ప్రవర్తనపై పార్టీ తగినవిధంగా సూచనలు ఇవ్వాలని పేర్కొంది. ఈసీ ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 77 ప్రకారం అధ్యక్షులను బాధ్యులను చేస్తూ నోటీసులు వెల్లడించింది. ఇటీవల లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాహుల్ గాంధీ చేసిన వివాదాస్పద వ్యాఖ్యల పైన అటు బీజేపీ ఇటు కాంగ్రెస్ పార్టీలు ఫిర్యాదు చేసిన తర్వాత ఎన్నికల కమిషన్ స్పందించి సమాధానం చెప్పాలంటూ నోటీసులు జారీ చేసింది.

# బిడ్డ బెయిల్ కోసం బీజేపీకి కేసీఆర్ మద్దతు

యాత్ర అంటూ తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. గత ఏడాది డిసెంబర్ 3న తెలంగాణ ప్రజలు కారును షెడ్డుకు పంపించారని ఎద్దేవా చేశారు. షెడ్డుకు పోయిన కారు తుప్పుపట్టిందని ఇక అది బయటకు రాదన్నారు. కేసీఆర్ దాదాపు పదేళ్ల ముఖ్యమంత్రిగా ఉన్నాడని, కానీ ఏనాడూ ఫామ్ హౌస్ నుంచి బయటకు రాలేదన్నారు. అసెంబ్లీకి రాని కేసీఆర్ టీవీలో కూర్చొని తనకు ఇష్టం వచ్చింది మాట్లాడారని విమర్శించారు. అసలు నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల్లో కేసీఆర్‌ను నమ్మేవారు ఉన్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణలో కేసీఆర్, ఢిల్లీలో నరేంద్ర మోదీ పదేళ్లు అధికారంలో ఉన్నారని కానీ ఇచ్చిన హామీలను మాత్రం నెరవేర్చలేదని విమర్శించారు.

దేశంలో 70 ఏళ్లుగా అమలులో ఉన్న రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ తలపెట్టిందని, ఇదే వారి అసలు అజెండా అని ఆరోపించారు తెలంగాణ సీఎం, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దతుగా గురువారం రాత్రి రాజేంద్రనగర్‌లో నిర్వహించిన రోడ్ షోలో పాల్గొని ప్రసంగించారు సీఎం రేవంత్. ఈ సందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై విమర్శలు గుప్పించారు. కేసీఆర్, మోదీ పదేళ్లు అధికారంలో ఉన్నారని, అయినా ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. డిసెంబర్ 3న ప్రజలు కారును షెడ్డుకు పంపించారని, షెడ్డుకు పోయిన కారు తుప్పుపట్టి పోయిందని రేవంత్ ఎద్దేవా చేశారు. అది ఇక రాదని, కారు తుప్పుపట్టి పోయినందుకే బస్సు వేసుకుని బయలుదేరారని అన్నారు. వంద ఎలుకలు తిన్న పిల్లి కాశీకి పోయినట్లుగు కేసీఆర్ వైఖరి ఉందని.. ఆయన పదేళ్ల పాటు ఎప్పుడైనా ఫామ్‌హౌజ్ నుంచి బయటకు వచ్చారా? అని రేవంత్ ప్రశ్నించారు. పదేళ్లలో ఎప్పుడైనా బయటికి వచ్చి, రైతులతో మాట్లాడారా ? పంటలను పరిశీలించారా ? అని సీఎం రేవంత్‌రెడ్డి నిలదీశారు. నాలుగు గంటలు టీవీలో మాట్లాడిన బీఆర్ఎస్‌అధినేత అసెంబ్లీకి వచ్చి ఎందుకు సమాధానాలు చెప్పలేదని ప్రశ్నించారు. రైతుల ఆదాయం పెంచుతానన్న మోదీ వారికి ఖర్చులు పెంచారనిఆరోపించారు.

నల్ల చట్టాలు తెచ్చి వేల మంది రైతుల ప్రాణాలు బలి తీసుకున్నారని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు వస్తే.. రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ చూస్తోందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. పార్లమెంట్‌లో మూడింటిరెండు మెజార్టీ వస్తే, రిజర్వేషన్లు రద్దు చేయటమే ఆ పార్టీ అజెండా అని వ్యాఖ్యానించారు. ఆర్ఎస్ఎస్ విధానాలు, అజెండానే మోదీ సర్కారు అమలు చేస్తోందని విమర్శించారు. రిజర్వేషన్లు రద్దు చేయాలనేది ఆర్ఎస్ఎస్ అజెండాలో ఉందని, దాన్ని అమలు చేయడమే బీజేపీ లక్ష్యమని చెప్పుకొచ్చారు. తెలంగాణకు ఇచ్చిన హామీలను కేంద్రం నెరవేర్చలేదని మండిపడ్డారు.

# రాయలసీమలో జగన్‌పై తిరుగుబాటు

24 రోజుల పాటు సిద్ధం అన్నాడు, మళ్లీ మేమంతా సిద్ధం అన్నాడు నిన్ను ఓడించడానికి ప్రజలు కూడా సిద్ధం. ఈ రైల్వే కోడూరుకు ఒక్క మంచి పనిచేశాడా, కనీసం కడపకు ఒక్క పని చేశావా? మంచి పనులు చేసుంటే చెప్పుకో. ఇక్కడే అన్నమయ్య డ్యాం ఉంది కొట్టుకుపోయింది. అన్నమయ్య ప్రాజెక్టు కాపాడలేని ఈ చెత్త ముఖ్యమంత్రి మూడు రాజధానులు కడతాడంట. అన్నమయ్య ప్రాజెక్టు ప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన వారికి ఇళ్లు కట్టించలేని ముఖ్యమంత్రి మూడు రాజధానులు కడతా అంటే ఎవరైనా నమ్ముతారా?

మూడు రాజధానుల పేరుతో ఈ రాష్ట్రాన్ని అడ్రస్ లేకుండా చేసిన వ్యక్తి జగన్. ఇతను అహంకారి మాత్రమే కాదు ఒక సైకో మనస్తత్వం ఉన్న వ్యక్తి. అందుకే నేను పిలుపునిస్తున్నా సైకో పోవాలి కూటమి రావాలి. ప్రజల జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా? ఖర్చులు మాత్రం పెరిగాయి. దీనికి కారణం పాలకుడే. నేను చాలా మంది సీఎంలను చూశాను. ఇద్దరం మాజీ ముఖ్యమంత్రులం ఇక్కడే ఉన్నాం. ఇంత చెత్త ముఖ్యమంత్రిని నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. కరెంటు చార్జీలు 9 సార్లు పెంచాడు. రూ.200 వచ్చే కరెంటు బిల్లు ఇప్పుడు రూ.1000 వస్తోంది. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి, ఆర్టీసీ చార్జీలు పెంచారు, మద్యం ధరలు పెంచారు. ఈ ప్రభుత్వంలో అమ్ముతున్న మద్యం తాగి మా ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి, కూటమి అధికారంలోకి వచ్చాక నాణ్యమైన మద్యం ఇవ్వండి ఈ జలగ మమ్మల్ని దోచేస్తున్నాడు మమ్మల్ని ఆదుకోండి అని ఓ తమ్ముడు ప్లకార్డు పెట్టి చెబుతున్నాడు. ఒకప్పుడు క్వార్టర్ బాటిల్ రూ.60, ఇప్పుడది రూ.200! ఆ రూ.140 జగన్ జేబులోకి పోతున్నాయి. బాధ్యతలేని ముఖ్యమంత్రి నాసిరకం మద్యంతో ఆడబిడ్డల పుస్తెలు తెంపేస్తున్నాడు ఈ ముఖ్యమంత్రి జలగ. ఇక్కడ పాపాల పెద్దిరెడ్డి ఉన్నాడు. ఆయన మంత్రి, ఆయన తమ్ముడొక ఎమ్మెల్యే, ఆయన కొడుకు ఒక ఎంపీ. వీళ్లు ఏం ఒరగబెట్టారు? ఎంపీ ఏమైనా పనిచేశాడా? ఒక్కటి మాత్రం జరిగింది. బెరైటీస్ గనులను దోచేసి వేల కోట్లు కొల్లగొట్టారు.నేను ఉన్నప్పుడు, కిరణ్ కుమార్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఎర్రచందనం దొంగలను కట్టడి చేశాం. కానీ ఈ దుర్మార్గులు వచ్చాక స్మగ్లర్లను ప్రోత్సహించారు. ఇక్కడి ఎమ్మెల్యే కూడా ఆ స్మగ్లర్లలో ఒక భాగం. గనుల్లో, మద్యంలో, ఇసుకలో దోచుకున్న డబ్బుతో ఎన్నికలకు వస్తున్నారు. ఇక్కడ పెద్దిరెడ్డి అరాచకాలు అర్థం కావడంలేదు. నేను కన్నెర్ర చేస్తే పెద్దిరెడ్డి ఇంట్లోంచి బయటికి వచ్చేవాడా? అవులాపల్లి రిజర్వాయర్ పేరిట రూ.600 కోట్ల పని చేయకుండా దోచేసిన వ్యక్తి ఈ పెద్దిరెడ్డి. ఎన్జీటీ రూ.100 కోట్ల జరిమానా వేసినా, సిగ్గులేని ఈ ప్రభుత్వం రూ.25 కోట్ల ప్రజధనాన్ని ఎన్జీటీకి కట్టారు. తప్పు ప్రభుత్వానిది, శిక్ష ప్రజలకా? హంద్రీనీవా, గాలేరు-నగరి పనులు జరిగాయా? నీళు వచ్చాయా? ఇక్కడ నీళ్లు తీసుకురాకుండా, హంద్రీనీవాకు సమాంతరంగా గండికోట నుంచి ప్రాజెక్టు మంజూరు చేసి పెద్దిరెడ్డి రూ.1500 కోట్లు కొట్టేశాడు. ఇవన్నీ మేం చెప్పాం, పోరాడాం దాంతో అంగళ్లులో నాపైనా, 600 మంది టీడీపీ కార్యకర్తలపైనా కేసులు పెట్టారు.పెద్దిరెడ్డీ నీ పనైపోయింది. నీ కుటుంబ పాలనకు ప్రజలు చరమగీతం పాడతారు. నీ దగ్గర డబ్బులు ఉంటే మా దగ్గర ప్రజాబలం ఉంది. ఇక్కడ ఉండే మిథున్ రెడ్డి పిఠాపురం వెళ్లి పవన్ కల్యాణ్ ను ఓడిస్తాడట, బచ్చా! పవన్ కల్యాణ్ ను నువ్వా ఓడించేది? నిన్ను ప్రజలు ఇక్కడే పూడ్చిపెడతారు. ఇంకోపక్క, పుడింగి పెద్దిరెడ్డి కుప్పానికి వెళ్లి నన్ను ఓడిస్తాడట. నడమంత్రపు సిరితో కొవ్వెక్కి కొట్టుకుంటున్నారు. జనసైనికులు, టీడీపీ కుటుంబ సభ్యులు, బీజేపీ సైనికులు నిన్ను, నీ కుటుంబాన్ని రాజకీయంగా భూస్థాపితం చేసేందుకు సిద్ధంగా ఉన్నారు.జగన్ ప్రతి ఎన్నికలకు ఏదో ఒక కొత్త విషయంతో వస్తాడు. 2014లో తండ్రి లేనివాడ్నంటూ వచ్చాడు. ఏదో రకంగా సానుభూతి పొందాలనేది అతడి ప్రయత్నం. ఇక్కడే కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నాడు. ఇప్పుడాయన బీజేపీలో, నేను టీడీపీలో ఉన్నా. మేమిద్దరం కలిసి పాల్గొంటున్న రెండో సభ ఇది. గతంలో మేం సిద్ధాంతాల పరంగా విభేదించుకుని ఉండొచ్చేమో కానీ, వ్యక్తిగతంగా ఎప్పుడూ విమర్శించుకోలేదు. ప్రత్యేక హోదా కోసం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన వ్యక్తి కిరణ్ కుమార్ రెడ్డి. కానీ, జగన్ మోహన్ రెడ్డి సోనియాగాంధీ వెనుక దాక్కొని సమైక్యాంధ్ర పేరుతో నాటకాలు ఆడాడు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ జగన్ మోహన్ రెడ్డి రాజకీయాల్లో ఉన్నాడా? ఎప్పుడైనా కనబడ్డాడా? నీ తండ్రి కూడా నీ గురించి భయపడ్డాడు. ఏదో తప్పు చేసి చెడ్డపేరు తెస్తాడని బెంగళూరు పంపించారు. 2009లో తండ్రి చనిపోతే సంతకాలు సేకరించిన సైకో ఈ ముఖ్యమంత్రి. బాబాయ్ ని చంపినవాళ్లను పక్కనబెట్టుకుని దేవుడికే తెలుసు అంటున్నాడు. సాక్షి పేపర్ లో ఏం చెప్పావు మొదట గుండెపోటు అని చెప్పావా లేదా, ఆ తర్వాత నారాసుర రక్తచరిత్ర అన్నాడు. ఇవాళ మీ ఇంట్లో గొడవలు మాకు చుట్టే ప్రయత్నం చేస్తావా?" అంటూ చంద్రబాబు ప్రసంగించారు.

# ఇది దద్దమ్మ ప్రభుత్వం కాకుంటే ఏందన్నట్టు.?

అర్వపల్లి, తిరుమలగిరి, జనగాం మీదుగా భువనగిరి చేరుకున్నారు. మార్గమధ్యలో పలు చోట్ల కార్యకర్తలు ప్రజలకు అభివాదం చేశారు. సాయంత్రం 7 గంటలకు ప్రారంభమైన భువనగిరి రోడ్డు షోలో స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ "మొత్తం మూడు పార్టీలు పోటీలో ఉన్నాయి. పిచ్చిగా ఉన్మాదంతో కాకుండా ఏపార్టీకి ఓటు వేయాలో ఏ పార్టీ మనకోసం పనిచేస్తదో ఆలోచించి ఓటేయాలి. బీజేపీ మేకిన్ ఇండియా అంటూ పెద్ద పెద్ద నినాదాలు చేస్తూ ఒక్కటి అమలు చేస్తలేదు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మహిళల మీద దాడులు జరుగుతున్నాయి. డాలరు విలువ 83 రూపాయలకు పెరిగింది. ఒకపార్టీ దేవుని పేరు చెప్పి ఓట్లు అడుగుతంది ఇంకో పార్టీ దేవుని మీద ఒట్లు ఇదీ నడుస్తాంది. మనం అద్భుతంగా యాదాద్రిని నిర్మించుకున్నం కానీ ఎన్నడూ ఓట్లకోసం వాడుకోలే. భువనగిరిలో బీజేపీ కాంగ్రెస్ మిలకత్ అయినయి. అక్షింతలు తీర్థాలు మన పిలగాన్ల కడుపునింపుతదా? తలకాయ తెగిపడ్డా కరెంటు మోటార్లకు మీటర్లు పెట్టనని చెప్పిన మోడీకి.కేంద్రం ఒక్క నవోదయ పాఠశాల కూడా ఇయ్యలే. తెలంగాణకు అన్యాయం చేసింది బీజేపీ. ఇప్పుడు యువత భవిష్యత్తు మీదే ఆలోచించాలి. మన శత్రువే కాంగ్రెస్ పార్టీ. నాడు ఎవ్వడు లేకున్నా తెలంగాణ కోసం కొట్లాడి తెలంగాణ తెచ్చుకుని పదేండ్లు నడిపినాం. తల్లికొడివలే అందరినీ కాపాడుకున్నాం. మొదటి సంవత్సరంలోనే చెడిపోయిన కరెంటును బాగుచేసుకున్నాం. రైతులకు రైతుబంధు ఇచ్చుకున్నాం. బసవపురం రిజర్వాయర్ కట్టుకున్నం. కాంగ్రెస్ పెద్దలు ఐదెకరాలకు రైతుబంధు ఇస్తామంటున్నారు. మరి ఆరో ఏకరం వాడు ఎటుపోవాలి? పొలాలను ఎండబెట్టింద్రు. బోర్లు ఎండినాయి పూడికలు తీసే క్రేన్లు మల్లొచ్చినాయి. ధాన్యం కొంటలేరు. రాత్రిపూట మోటర్ పెట్టి పాము కాట్లకు సచ్చే దుర్మార్గపు పాలన కాంగ్రెస్ ది. కేసీఆర్ పొంగనే కట్క బంజేసినట్టే నీళ్లు ఆగినాయి కరెంటు ఆగింది. దద్దమ్మ ప్రభుత్వం కాకుంటే ఏందన్నట్టు. రైతులు చనిపోతే ఒక్క మంత్రి పోలె సీఎం పోలె. నా కండ్లముందాలనే పంట ఎండిపోతే ఎంజేయాల్నే నోరుమూసుకుని ఊకోవాల్నా కొట్లాడాల్నా? ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఇస్తాలేరు. చేనేత కార్మికులను ఆదుకుంటలేరు. నిరుద్యోగ భత్యం లేదు అంతా బోగస్. పంట ధాన్యానికి ఐదొందలు బోనస్ అన్నరు ఇప్పుడు లేదు అంటున్రు. రెండు లక్షలు రుణమాఫీ అన్నారు ఇచ్చింద్రా? కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం తుస్సుమన్నది బోనస్ అయింది.

## నా గుండె చీలిస్తే కనపడేది ప్రజలే

గృహజ్యోతికి విద్యుత్తు పరిస్థితి అన్న వస్త్రాలకు పోతే ఉన్న వస్త్రాలు పోయినట్టు అయింది. స్కూటీ రాలేదు కానీ లూటీ అయితాది. నన్ను తెలంగాణ కోసం పుట్టించింద్రు దేవుడు. ప్రజల గుండె చీలిస్తే కనిపించేది కేసీఆర్, కేసీఆర్ గుండె చీలిస్తే కనపడితే కనిపించేది తెలంగాణ ప్రజలు. దేర్ హోగా మగర్ అందేర్ నహీ.. మనది సెక్యులర్ పార్టీ. నా బిడ్డను తీసుకపోయి అరెస్ట్ చేసింద్రు, ప్రాణం పోయేదాకా న్యాయం కోసం కొట్లాడుతాం. బీఆర్ఎస్ కారు గుర్తుమీద ఓటేసి క్యామ మల్లేష్ గారిని గెలిపించండి. ఆయన 24 గంటలు మీ సేవలో వుంటాడు తలలో నాలుక లాగా ఉంటాడు. ఇదే ఉత్సాహం మే 13 దాకా చూయించి బీఆర్ఎస్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి" అని కేసీఆర్ పిలుపు ఇచ్చారు.

# నరేంద్ర మోదీని మూడోసారి ప్రధానిని చేద్దాం

**మెదక్ :** మెదక్ నుంచి పార్టీ అభ్యర్థి రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో బీజేపీని కనీసం 12 లోక్ సభ స్థానాల్లో గెలిపించాలన్నారు. లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 400 స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నరేంద్ర మోదీని మూడోసారి ప్రధానిని చేద్దామని పిలుపునిచ్చారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన బీజేపీ విశాల జనసభ బహిరంగసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ అయోధ్యలో రామమందిరం కోసం ప్రధాని మోదీ కృషి చేశారన్నారు. కశ్మీర్‌ను భారత్‌లో శాశ్వతంగా అంతర్భాగం చేసేందుకు మోదీ ఎంతో చేశారన్నారు. తెలంగాణలో విమోచన దినోత్సవం నిర్వహించాల్సి ఉందన్నారు. మజ్లిస్ పార్టీకి భయపడి బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు విమోచన దినోత్సవాన్ని నిర్వహించడం లేదని ఆరోపించారు. బీజేపీ వచ్చాక సెప్టెంబర్ 17న తప్పకుండా విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.ఈ పదేళ్ల కాలంలో దేశంలో ఎన్నో సమస్యలను పరిష్కరించామని జమ్మూ కశ్మీర్‌లో ఆర్టికల్ 370ని తొలగించామని చెప్పారు. తెలంగాణను ఢిల్లీకి ఏటీఎంగా మార్చేశారని ఆరోపించారు. మోదీ మూడోసారి ప్రధాని అయ్యాక తెలంగాణలో అవినీతి లేకుండా చేస్తామన్నారు. సమగ్ర తెలంగాణ వికాసం బీజేపీతోనే సాధ్యమని పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన నామినేషన్లు

పెద్ద ఎత్తున నిమినేషన్లు దాఖలయ్యాయి. శుక్రవారం నామినేషన్లు పరిశీలించనున్నారు. ఈనెల 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది. ఆ తర్వాత పోటీలో ఉండే తుది అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. ఇండిపెండెంట్లకు గుర్తుకు ఖరారు చేస్తారు. వచ్చే నెల పదకొండో తేదీ సాయంత్రం వరకూ ప్రచార గడువు ఉంది. పదమూడో తేదీన పోలింగ్ జరుగుతుంది.

## ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు కూడా

జమిలీ ఎన్నికలు జరుగుతున్నందున ఏపీలో ఎక్కువ హడావుడి కనిపిస్తోంది. 175 నియోజకవర్గాల్లో రెండు ప్రాధన పార్టీల అభ్యర్థులు భారీ ర్యాలీలు నిర్వహించారు. నామినేషన్ల దాఖలుకు భారీ బలప్రదర్శన చేశారు. ఖర్చుకు వెనుకాడకుండా హంగామా చేశారు. పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలయ్యాయి. ఏపీలో 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు బుధవారం వరకూ 4210 నామినేషన్లు దాఖలయ్యాయి. చివరి రోజు మరో వెయ్యి వరకూ దాఖలయ్యే అవకాశం ఉంది. మొత్తం ఎన్ని దాఖలయ్యాయన్నదానిపై అధికారిక ప్రకటన ఈసీ చేసే అవకాశం ఉంది. ఏపీలో లోక్ సభ కూడా ఎన్నికలు కూడా జరుగుతున్నా జాతీయ అంశాలు కానీ లోక్ సభ ఎన్నికల అంశం కాని హైలెట్ కావడం లేదు. అసెంబ్లీ ఎన్నికలే ప్రధానంగా మారాయి.

## తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు మాత్రమే

తెలంగాణలో గత డిసెంబర్ లోనే అసెంబ్లీ ఎన్నికలు పూర్తయిపోయాయి. ఈ కారణంగా లోక్ సభ ఎన్నికలు మాత్రమే జరుగుతున్నాయి. ఐదు నెలల్లోనే మళ్లీ ఎన్నికలు రావడంతో క్షేత్ర స్థాయిలో పెద్దగా ఎన్నికల వాతావరణం ఎక్కడా కనిపించడం లేదు. రాజకీయ పార్టీలు మాత్రం హడావుడిగా ప్రచారం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. రాజకీయ పార్టీలకు ఈ లోక్ సభ ఎన్నికలు కీలకం కావడంతో బలమైన అభ్యర్థుల్ని ఎంపిక చేసి ప్రచార బరిలోకి దిగారు.

## ఇక ప్రచార హోరు

నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో ఇక రాజకీయ పార్టీలు ప్రచారాన్ని హోరెత్తించనున్నాయి. తెలంగాణతో పాటు ఏపీలో అగ్రనేతలు వరుసగా పర్యటించబోతున్నారు. బీజేపీ తరపున ప్రధాని మోదీ రంగంలోకి దిగుతున్నారు. అమిత్ షా, రాజ్ నాత్ సింగ్ వంటి వారు ఇప్పటికే తెలంగాణలో సభలు నిర్వహించారు. ఏపీలోనూ ప్రధాని మోదీ పర్యటించబోతున్నారు. వచ్చే రెండు వారాలు తెలుగు రాష్ట్రాల్లో ప్రచారం హోరెత్తనుంది. అసెంబ్లీ ఎన్నికలు జరుగుతూండటంతో ఏపీలోనే ఎక్కువ సందడి కనిపిస్తోంది.

# ప్రపంచంలోనే ఖరీదైన ఎన్నికలు

ఎంతో ఆసక్తిగా గమనిస్తూ ఉంటాయి. అయితే రాను రాను మన దేశంలో జరిగే ఎన్నికల్లో ధన ప్రవాహం అధికం అవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈసారి ఎన్నికలకు భారీగా ఖర్చులు పెట్టనున్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల ఖర్చు దాదాపు రూ.1.35 లక్షల కోట్లకు చేరుకోనున్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచంలోనే మన సార్వత్రిక ఎన్నికలు అత్యంత ఖరీదైన ఎన్నికలుగా భావిస్తున్నారు. ఈ ఖర్చులో దాదాపు సగం వాటా అధికారంలో ఉన్న బీజేపీదేనని పేర్కొన్నారు. ఈసారి లోక్‌సభ ఎన్నికల ఖర్చు ప్రపంచంలోనే అత్యధికంగా రూ.1.35 లక్షల కోట్లకు చేరుకోనున్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికాకు చెందిన ఓపెన్‌సీక్రెట్స్ సంస్థ తెలిపిన వివరాల ప్రకారం అమెరికాలో 2020 అధ్యక్ష ఎన్నికల్లో అయిన రూ.1.2 లక్షల కోట్ల ఖర్చు మన ఎన్నికలు దాటేయనున్నట్లు పేర్కొన్నారు. అయితే దేశంలో మొత్తం 96.6 కోట్ల మంది ఓటర్లు ఉండగా సరాసరిన ఒక్కో ఓటరుకు రూ.1400 ఖర్చు చేస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు. అయితే గతంలో 2019 సార్వత్రిక ఎన్నికల్లో అయిన రూ.60 వేల కోట్లతో పోలిస్తే ఈసారి డబుల్ కంటే ఎక్కువ ఖర్చులు కానుండటం గమనార్హం. ఇక దేశంలోని ఎన్నికల్లో పెట్టే ఖర్చుకు సంబంధించిన అంశాలను సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ అనే స్వచ్ఛంద సంస్థ గత 35 ఏళ్లుగా జాగ్రత్తగా గమనిస్తోంది. ఈ క్రమంలోనే ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో భారీ ఖర్చు కానున్నట్లు సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ సంస్థ ఛైర్మన్ భాస్కర్ రావు అంచనా వేశారు. అయితే ఈ ఖర్చులో ఎన్నికల సంఘంతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పోటీ చేసే అభ్యర్థులు వివిధ సంస్థలు, రాజకీయ పార్టీలు చేసే అన్ని రకాల ఎన్నికల సంబంధిత ఖర్చులు ఉంటాయని పేర్కొన్నారు. అయితే ఈసారి ఎన్నికల ఖర్చులు రూ.1.2 లక్షల కోట్లు అవుతాయని ముందుగా అంచనా వేసినట్లు భాస్కర్ రావు తెలిపారు. అయితే ఎలక్టోరల్ బాండ్ల వివరాలు బహిర్గతం కావడం ఎన్నికల ఖర్చులను లెక్కించడం వంటి అంశాల ఆధారంగా ఈ ఖర్చును రూ.1.35 లక్షల కోట్లుగా అంచనా వేసినట్లు వివరించారు. ఇక ఎన్నికల తేదీలను ప్రకటించడానికి 3, 4 నెలల ముందు నుంచి చేసిన ఖర్చులు కూడా లెక్కలోకి వస్తాయని పేర్కొన్నారు. ఎన్నికల బాండ్ల నుంచే కాకుండా రకరకాల మార్గాల్లో డబ్బు ప్రవాహం కొనసాగుతుందని తెలిపారు. ఈ ఖర్చులను ఎన్నికల సంఘం విధించిన వ్యయ పరిమితుల కిందికి రాకుండా పార్టీలు, అభ్యర్థులు రకరకాల మార్గాలను అన్వేషిస్తూ ఉంటారు. 2019 ఎన్నికల్లో రూ.60 వేల కోట్లు ఖర్చు చేసినట్లు నివేదికలు అంచనా వేయగా అందులో 45 శాతం బీజేపీ ఖర్చు పెట్టినట్లు తెలిసింది. అయితే బీజేపీ ఖర్చులు ఈసారి ఎన్నికల్లో మరింత భారీగా పెరిగే అవకాశం ఉందని భాస్కర్ రావు పేర్కొన్నారు. ఇక ఎన్నికల ప్రచారంలో డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని వెల్లడంచారు. పార్టీల సిద్ధాంతాల కంటే డబ్బుబలం పైనే విశ్వాసం పెరుగుతోందని ఇటీవల రాసిన 'నెక్ట్స్ బిగ్ గేమ్ ఛేంజర్ ఆఫ్ ఎలక్షన్స్' పుస్తకంలో ఆయన తెలిపారు.

# నా ఒంటిపై బట్టల గురించి మాట్లాడతారా.?

జగన్ రెడ్డి మరిచిపోయాడు. గతంలో సాక్షి ఛానెల్ కి పసుపు రంగు ఉండేది. స్వయంగా వైఎస్ఆర్ చెప్పాడు పసుపు మంగళకరం అయిన రంగు. అది టీడీపీ సొంతం కాదు అని వైఎస్ఆర్ అన్నారు" అని షర్మిల ఆక్షేపించారు. గుంటూరులో జరిగిన భారీ బహిరంగ సభలో వైఎస్ షర్మిల ప్రసంగించారు.

## మోదీకి జగన్ దత్తపుత్రుడు

ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వాళ్ళు చీర గురించి మాట్లాడతారా? నా ఒంటిమీద ఉన్న బట్టలు గురించి మాట్లాడుతుంటే సభ్యత ఉందని అనుకోవాలా? జగన్ రెడ్డికి అసలు సంస్కారం ఉందా?చూసుకుంటూ రాసిచ్చిన స్క్రిప్ట్ చదివేది జగన్ రెడ్డే. మక్కీకి మక్కీ చదివేది జగన్ రెడ్డి. నేను వైఎస్ఆర్ బిడ్డను నాకు మోకరిల్లె అవసరం లేదు. మీ కుక్క బిస్కెట్లు తిని ఎంతో మంది నాపై తప్పుడు ప్రచారం చేసినా పట్టించుకోలేదు. బీజేపీ దగ్గర మోకరిల్లింది మీరు. మోదీకి దత్తత పుత్రుడు జగన్ రెడ్డి. రాష్ట్ర ప్రయోజనాలు మీద ఒక్కరోజు మాట్లాడలేదు. జగన్ రెడ్డి వైఎస్ఆర్ వారసుడు కాదు. మోదీకి వారసుడు. క్రైస్తవులను చంపుతుంటే మోదీకి మద్దతు పలికాడు.

## రోజా, రజినీనే జగన్ కు చెల్లెళ్లు

అయ్యా మీకు ఇవ్వాళ బందువులు ఎవరు? మీకోసం పరితపించిన వాళ్ళు ఇవ్వాళ మీ వెనకా ముందు ఉన్నారో చూస్కోండి. జగన్ రెడ్డితో చెల్లెల్లు ఎవరు లేరు. వైఎస్ఆర్ ను తిట్టిన రోజా, రజినీ ఇప్పుడు జగన్ కి చెల్లెళ్లు. అసెంబ్లీ వేదికగా వైఎస్ఆర్ ను తిట్టిన వాళ్ళు ఈయనకు బంధువులు. సీబీఐ వైఎస్ఆర్ పేరును అసలు చార్జ్ షీట్ లో చేర్చలేదు. ఇవ్వాళ అసలు విషయాలు చెప్తున్నా. సీబీఐ ఛార్జిషీట్ లో వైఎస్ఆర్ పేరు చేర్పించింది జగన్ మోహన్ రెడ్డి లాయర్. కేసు నుంచి జగన్ ను బయట పడేసేందుకు వైఎస్ఆర్ పేరును సీబీఐ చార్జిషీట్ లో చేర్పించాడు. ప్రతిఫలంగా జగన్ కు మేలు చేసినందుకు అదే సుధాకర్ రెడ్డికి అడ్వకేట్ జనరల్ పదవి ఇచ్చాడు.

## మీలో ఉన్నది గుండెనా.? బండనా.?

ఇది వాస్తవం కాదా జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. మమ్మల్ని తిట్టిపోసే మీరు ఆలోచన చేసుకోండి. సౌభాగ్యమ్మ లెటర్ రాస్తే కనీసం స్పందన లేదు. మీలో ఉన్నది గుండెనా.? బండనా? సొంత చిన్నాన్నను చంపిన వారిని పక్కన పెట్టుకొని తిరుగుతున్నారు.

హంతకులను రక్షిస్తూ వాళ్ళకే ఎంపీ టిక్కెట్లు ఇచ్చారు. జగన్ ఇవ్వాళ పులివెందులకు వెళ్ళారు. వివేకానంద రెడ్డి ప్రస్తావన తీశారు. ఒక్క మంచిమాట కూడా జగన్ నోట నుంచి రాలేదు. వివేకాకు రెండో పెళ్లి అయ్యిందట ఇంకో సంతానం ఉందట. వివేకా ప్రజా నాయకుడు అని గానీ వైఎస్ఆర్ కి తమ్ముడు అని ఎందుకు చెప్పలేదు? వైసీపీ కోసం ఎంత పని చేశారు వివేకా? ఇదేమి గుర్తుకు రాలేదా? వీళ్ళు వివేకా గురించి మాట్లాడొచ్చు అంట మేము మాట్లాడొద్దు అంట అంటూ విమర్శించారు.

## మీకు దేవుడు ఇంగితం ఇవ్వలేదా?

మేము మాట్లాడకూడదనే కోర్టు నుంచి ఆర్డర్ తెచ్చారు. అవినాష్ రెడ్డి చిన్నవాడు అంట, మంచోడు అంట. ఆయన భవిష్యత్ పాడు చేస్తున్నమట. అవినాష్ రెడ్డిని ఎంపీగా నిలబెట్టినప్పుడు మేము ఎదురు చెప్పలేదు. వివేకా వద్దు వద్దు అన్నా మేము కాదు అనలేదే. వివేకా హత్య రోజు మేము అవినాష్ రెడ్డి నిందితుడు అని చెప్పలేదు కదా. మాకు అవినాష్ రెడ్డి భవిష్యత్ పాడు చేసే అవసరం లేదు. ఎందుకు అవినాష్ రెడ్డిని నమ్ముతున్నారు గుడ్డిగా? మీకు దేవుడు ఇంగితం ఇవ్వలేదా ? ఆలోచన శక్తి లేదా? సీబీఐ అన్ని ఆధారాలు చూపిస్తుంటే మీకు కనపడటం లేదా? మీకు అన్ని తెలిసి కూడా అవినాష్ రెడ్డిని కాపాడుతున్నారు. అవినాష్ రెడ్డిని ఎందుకు కాపాడుతున్నారు సమాధానం చెప్పాలి. సాక్షి ఛానెల్ లో వివేకా హత్యను గుండెపోటుగా చూపించారు. అధికారంలో లేనప్పుడు సీబీఐ దర్యాప్తు కావాలని అడిగారు. అధికారంలోకి వచ్చాక సీబీఐ దర్యాప్తు వద్దు అన్నారు. మామ రవీంద్రనాథ్ రెడ్డి చెప్పాడు సాక్ష్యాలు తుడుస్తుంటే అవినాష్ నిలబడి చూశాడు అని" అని వైఎస్ షర్మిల జగన్ పై తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు.

## షాహిద్‌ను డైరెక్ట్ చేయనున్న


# వంశీపైడిపల్లి



బాలీవుడ్ నటుడు షాహిద్ కపూర్ తెలుగు దర్శకులతో సినిమాలు ప్లాన్ చేస్తున్నాడు. ఇప్పటికే షాహిద్ కపూర్ సందీప్ రెడ్డి వంగాతో 'కబీర్ సింగ్', గౌతమ్ తిన్ననూరితో 'జెర్సీ' చేశాడు. ఈ రెండు సినిమాలు తెలుగు రీమేక్ లే కావడం విశేషం. వాటిలో 'కబీర్ సింగ్' బ్లాక్ బస్టర్ గా నిలవగా.. 'జెర్సీ' మాత్రం విమర్శకుల ప్రశంసలు అందుకున్నప్పటికీ, బాక్సాఫీస్ దగ్గర ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. అయితే ఈ సినిమాల అనంతరం షాహిద్ మరో టాలీవుడ్ దర్శకుడిని లైన్‌లో పెట్టినట్లు తెలుస్తుంది.'బృందావనం, 'ఎవడు', 'మహర్షి, 'వారసుడు' సినిమాలతో బ్లాక్ బస్టర్‌లు అందుకున్న వంశీ పైడిపల్లి తో షాహిద్ తన నెక్ట్స్ మూవీ చేయబోతున్నట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించి షాహిద్‌తో సంప్రదింపులు జరుపగా ఓకే చెప్పినట్లు తెలుస్తుంది. పాన్ ఇండియా మూవీగా రూపొందనున్న ఈ చిత్రానికి దిల్ రాజ్ నిర్మాతగా వ్యవహారించనున్నట్లు సమాచారం. ఇక ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## రామాయణం కోసం

# శ్రమిస్తున్న రణ్‌బీర్



'యానిమల్'తో సూపర్ హిట్ అందుకున్న రణ్‌బీర్ కపూర్ తర్వాత సినిమా కోసం సిద్ధమవుతున్నారు. నితేశ్ తివారీ దర్శకత్వంలో భారీ వ్యయంతో రూపొందించనున్న 'రామాయణ'లో ఆయన లుక్ కోసం జిమ్‌లో శ్రమిస్తున్నారు. ఎంతోమంది సెలబ్రిటీల వ్యక్తిగత ట్రైనర్ శివోహం.. 'యానిమల్' నుంచి 'రామాయణ' వరకు రణ్‌బీర్ ఎంతో చమటోడ్చినట్లు రాసుకొచ్చారు. 'మూడు సంవత్సరాల నుంచి రణ్‌బీర్ ఎంతో కష్టపడుతున్నారు. జీవితంలో షార్ట్‌కట్‌లు తీసుకోవడం వల్ల సాధించేదేమీ లేదు. మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి తగిన ప్రణాళిక అవసరం. ఆయన సంకల్పం చాలా గొప్పది. మీతో ఇన్నేళ్ల నా ప్రయాణం మర్చిపోలేని జ్ఞాపకాలను ఇచ్చింది. తదుపరి బ్లాక్‌బస్టర్‌కు ముందుగానే శుభాకాంక్షలు' అని రాసుకొచ్చారు. 'యానిమల్' లుక్‌ను కొత్త ఫొటోతో పోలుస్తూ ఒక ఇమేజ్‌ను షేర్ చేశారు. దీనికి 'రామాయణ ది ఫిల్మ్' అనే హ్యాష్ ట్యాగ్‌ను జోడించారు. ఈ చిత్రంలో రణ్‌బీర్ లుక్ అదిరిపోయిందంటూ నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు. ఇటీవలే రణ్‌బీర్ విలువిద్య నేర్చుకుంటున్న ఫొటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ చిత్రం కోసం ఆయన కొన్ని రోజుల పాటు మాంసాహారం, మద్యపానం మానేశారు. భారీ తారాగణంతో నిర్మిస్తున్న 'రామాయణ' అప్‌డేట్స్ కోసం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

కొన్ని నెలల పాటు ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుపుకొన్న ఈ సినిమాకు సంబంధించి తాజాగా ముంబయిలోని ఓ స్టూడియోలో చిత్రీకరణ మొదలైంది. ఇందులోని నటీనటులు లుక్‌లు లీక్ కాకుండా ఉండేందుకు సెట్స్‌లోకి సెల్‌ఫోన్‌లను నిషేధించారు. దీనికి తెలుగు వెర్షన్ సంభాషణలు రాసే బాధ్యతను మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కు అప్పగించినట్లు సమాచారం. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి , రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మూడు భాగాలుగా దీన్ని విడుదల చేయాలని దర్శక నిర్మాతలు భావిస్తున్నారు. తొలి పార్ట్‌ను 2025 దీపావళికి తీసుకురావాలని ఎ÷-లాన్ చేస్తున్నారు.

## షాహిద్‌కు పెద్ద ఫ్యాన్‌ను..

# మృణాల్ ఠాకూర్



షాహిద్ కపూర్ హీరోగా దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తెరకెక్కించిన చిత్రం 'జెర్సీ'. నాని కథానాయకుడి గా తెలుగులో వచ్చిన 'జెర్సీ' రీమేక్‌గా రూపొందింది. ఇందులో షాహిద్ సరసన మృణాల్ ఠాకూర్ నటించారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో ఆ సినిమాలోని ఓ సన్నివేశాన్ని గుర్తుచేసుకున్నారు. 'నేను షాహిద్ కపూర్‌కు అభిమానిని. ఆయనతో కలిసి నటించే అవకాశం రాగానే వెంటనే ఓకే చెప్పాను. మొదటిరోజు షూటింగ్‌లో ఆయన నవ్వు చూస్తూ చాలాసేపు అలానే ఉండిపోయా. మీ నవ్వు తెరపై ఎలా ఉందో నిజంగా కూడా అలాగే ఉందని చెప్పాను. ఆయనతో నటించిన రోజులను జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేను. మంచి కో-స్టార్. అంతపెద్ద స్టార్‌తో నటించాలంటే మొదట ఇబ్బందిగా అనిపించింది. వారం తర్వాత అలవాటుపడ్డాను. ఆ సినిమాలో ఒక సన్నివేశంలో నటించాలంటే చాలా భయపడ్డాను. అందులో షాహిద్ కపూర్‌ను కొట్టే సన్నివేశం చాలా కఠినమైనది. నేను నిదానంగా కొడతాను.. మీరు ఎడిట్ చేసుకోండి అని సూచించాను. దానికి దర్శకుడు అంగీకరించలేదు. ఈ సీన్‌కు షాహిద్ చాలా సపోర్ట్ చేశారు. 'మీ మాజీ బాయ్‌ఫ్రెండ్‌ను గుర్తుచేసుకుని నన్ను చెంపదెబ్బ కొట్టండి' అని సరదాగా చెప్పారు. ఆ సన్నివేశాన్ని కేవలం రెండు కెమెరాలతో చిత్రీకరించారు. మూడు గంటల సమయం పట్టింది' అని గుర్తుచేసుకున్నారు. ఇక మృణాల్ తనకు వచ్చిన అవకాశాల గురించి ఇటీవల మాట్లాడారు. తనను తాను నిరూపించుకొనే అవకాశాల కోసం ఎదురుచూసినట్లు చెప్పారు. తల్లి, అక్క పాత్రలు పోషించాల్సి వచ్చినా భయపడనన్నారు. సంవత్సరానికి 5 సినిమాల్లో నటించాలనే కోరికేం లేదని.. చేసిన ఒక్క చిత్రమైనా ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తిండిపోతే చాలన్నారు. తాజాగా విజయ్ దేవరకొండతో కలిసి 'ఫ్యామిలీస్టార్'తో సందడి చేసిన మృణాల్ ప్రస్తుతం బాలీవుడ్‌లో ఒక సినిమా చేస్తున్నారు.

## గోట్ సినిమా కోసం

# శ్రీలీలకు ఆఫర్ ?


దర్శకుడు వెంకట్ ప్రభు సినిమాలకు ఓ ప్రత్యేకత ఉంటుంది. టెక్నికల్‌గా హైలో ఉంటుంది. స్క్రీన్ మొత్తం నటీనటులు కనిపిస్తారు. విజయ్‌తో ఆయన తెరకెక్కిస్తున్న గోట్ చిత్రంలోనూ ఇవి కొనసాగుతున్నాయని టీమ్ చెబుతోంది. ఈ చిత్రం తర్వాత తన 69వ చిత్రం చేసి విజయ్ నటనకు స్వస్తి పలకనున్నారనే టాక్ కొంతకాలంగా వినిపిస్తోంది.వెంకట్‌ప్రభు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఏజీఎస్ ఎంటర్‌టెయిన్‌మెంట్ సంస్థ భారీ బ్జడెట్‌తో నిర్మిస్తోంది. నటి మీనాక్షి చౌదరి, స్నేహ, లైలా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ప్రశాంత్, ప్రభుదేవా, వైభవ్, ప్రేమ్‌జీ, మైక్ మోహన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు. షూటింగ్ చివరి దశలో ఉంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 5న వినాయక చవితి సందర్భంగా విడుదల చేయనున్నట్లు యూనిట్ వర్గాల నుంచి సమాచారం. అయితే ఈ చిత్రం గురించి ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ఇందులో ఓ పత్యేక పాత్రలో త్రిష తళుక్కుమన బోతున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడా స్పెషల్ అప్పీరియన్స్‌ను ఇవ్వడానికి టాలీవుడ్ క్రేజీ నటి శ్రీలీలతోచర్చలు జరుగుతున్నట్లు మరో వార్త సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. అంతే కాదు. ఇందులో శ్రీ లీలకు ప్రత్యేకంగా ఒక పాట కూడా ఉందని తెలుస్తోంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. ఇదే నిజం అయితే శ్రీలీల కోలీవుడ్ ఎంట్రీ చిత్రం గోట్ అవుతుంది. అలాగే తమిళ స్టార్ అజిత్‌తో జత కట్టడానికి రెడీ అవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.



## వాణిజ్య ప్రకటనలతో

# మహేశ్ బాబు బిజీ

సూపర్‌స్టార్ మహేష్ సినిమాలు చేస్తూనే మరోపక్క వాణిజ్య ప్రకటనలు, వ్యాపారాలతోనూ బిజీగా ఉన్నారు. ఇప్పటికే ఆయన హైదరాబాద్‌లో ఏషియన్ సంస్థతో కలిసి ఏఎంబి సినిమాస్ పేరుతో మల్టీప్లెక్స్‌ని నిర్వహిస్తున్నారు. ఏషియన్ మహేష్ బాబు మల్టీప్లెక్స్ అనగానే ఒక ల్యాండ్ మార్క్ అయిపోయింది. ఇప్పుడు మహేష్ బాబు తన బిజినెస్‌ని మరింత పెంచుతున్నారు. మరోసారి ఏషియన్ సంస్థతో కలిసి ఇదే ఏఎంబి పేరుతో బెంగళూరులో మల్టీప్లెక్స్ మొదలు పెట్టబోతున్నారు. ఇక ఈ మల్టీప్లెక్స్ నిర్మాణానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఏషియన్ సంస్థ ఒక అధికారిక ప్రకటన రిలీజ్ చేసింది. ఈ పూజా కార్యక్రమాలలో ఏషియన్ సంస్థ చీఫ్ సునీల్ నారంగ్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులు, కన్నడ నిర్మాత రాక్‌లైన వెంకటేష్ ఉన్నాయి. ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అయితే మహేష్‌బాబు కుటుంబ సభ్యులు ఎవరూ ఈ వేడుకలో పాల్గొనలేదు. 'నమ్మ బెంగళూరు ఆట చూస్తావా? మీ అభిమాన ఎఎంబీ సినిమాస్ ఇప్పుడు బెంగళూరులో అడుగుపెట్టబోతోంది. నేడే పూజా కార్యక్రమాలు జరిగాయి' అని ఎఎంబీ సినిమాలో అధికారిక ట్విట్టర్‌లో పోస్ట్ చేసిన పోస్ట్‌కు మహేష్ రీపోస్ట్ చేశారు.



# అడ్డగోలుగా
# అక్రమ నిర్మాణాలు

- చక్రం తిప్పుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు - ఏసిపి కనుసన్నల్లో నిర్మాణాలు - చోద్యం చూస్తోన్న డిసి, జెడ్ సి
- విచ్చల విడిగా అక్రమ నిర్మాణాలు - లక్షలలో జిహెచ్ఎంసి ఆదాయానికి గండి
- భారీగా పెరిగిన అధికారుల, సిబ్బంది అవినీతి సంపాదన











**కాప్రా (ప్రశ్న న్యూస్)** కాప్రా సర్కిల్ పరిధిలోని పలు కాలనీల్లో వెలుస్తోన్న అక్రమనిర్మాణాలకు అడ్డు అదుపులేకుండా పోతోంది. నిబంధనలను ఉల్లంఘించి ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు కన్నెత్తి చూడటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాప్రా, ఏఎస్ రావునగర్, చర్లపల్లి , మీర్పేట్ హెచ్బీకాలనీ, నాచారం, మల్లాపూర్ డివిజన్ ల పరిధిలో విచ్చల విడిగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులు, టౌన్ ప్లానింగ్ అధికారులు కుమ్మక్కై అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ భారీగా అవినీతి సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులు, సిబ్బందే పక్కా ప్లానింగ్ తో నిర్మాణదారులకు ఉచిత సలహాలిచ్చి ప్రోత్సహిస్తున్నారనే విమర్శలున్నాయి. ఏసీపీ గిరి రాజ్ కు ఎన్ని ఫిర్యాదులు చేసినా స్పందించడం లేదని కూల్చివేతలు పూర్తిగా మర్చిపోయారని దీనిపైన విజిలెన్స్ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనుమతుల మంజూరు నుంచి అక్రమ నిర్మాణాలు పూర్తయే వరకు సలహాలు, సూచనలతో సిబ్బంది అధికారులు భారీగా లంచాలు తీసుకొని చక్రం తిప్పుతున్నారు. పేరుకు మాత్రం నోటీసులిచ్చామంటూనే చేతులు దులుపుకుంటూ అక్రమార్కుల పక్షన నిలుస్తున్నారు. ఎమ్మెల్యే అక్రమ నిర్మాణాల వైపు వెళ్ళొందనే హెచ్చరికలు జారీ చేశారనీ చెబుతూనే అందినకాడికి అందినంత అన్నట్లుగా దండుకుంటున్నారు. మల్లాపూర్, ఏఎస్ రావు నగర్ డివిజన్లో వెలుస్తోన్ననిర్మాణాలకు ఓ దళారీ అన్ని తానై చూసుకుంటానని తన పలుకుబడితో పెత్తనం చెలాయిస్తున్నాడు. ఇక్కడి పరిసర ప్రాంతాల్లో వెలిసే నిర్మాణాలన్నీ అతగాడి కనుసన్నల్లోనే కొనసాగుతున్నాయంటే అధికారుల అవినీతి సొమ్ము పై చిత్తశుద్ధేమిటో ఇట్టే తెలుస్తోంది. చక్రిపురం హైటెన్షన్ విద్యుత్ తీగల సమీపంలోనే నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ నిర్మాణం వెలుస్తుంటే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం ఇదేమంటే నోటీసులు జారీ చేసాము స్పీకింగ్ నోటీసులిచ్చాం చర్యలు చేపడుతామంటూనే చేతులు దులుపుకుంటు అక్రమ నిర్మాణదారునికి ఏసీపీ గిరిరాజ్ పూర్తిగా సహకరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా జోనల్ కమిషనర్, ఉన్నతాధికారులు స్పందించి కాప్రా సర్కిల్ పరిధిలో వెలుస్తోన్న అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.











# గడీల వారసులు కావాలా.? గరీబోళ్ల బిడ్డ కావాలా.?

## - నేను పక్కా లోకల్ అంటున్న బండి సంజయ్

**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** కరీంనగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా బండి సంజయ్ నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర భాయ్ రజనీకాంత్ పటేల్ పాల్గొన్నారు. నామినేషన్ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీలో కాషాయం శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నాయి. ఈ సందర్భంగా మాట్లాడిన బండి సంజయ్ తాను లోకల్ అని మిగతా వారంతా నాన్ లోకల్ అని చెప్పుకొచ్చారు. బండి సంజయ్ ఇంకా ఏమన్నారంటే " కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు వందల కోట్ల రూపాయలు ఉన్నోళ్లు. వందల కోట్లు ఖర్చు చేయడానికి వచ్చినోళ్లు. వాళ్లు గెలిస్తే వేల కోట్లు సంపాదించుకుంటారు. నాకు కోట్ల ఆస్తుల్లేవు. కానీ మీ కోసం కొట్లాడి వందల కేసులున్నోడిని. వాళ్లకు ఆస్తి కోట్ల రూపాయలు. నా ఆస్తి మీరే. వాళ్లు గెలిస్తే వేల కోట్లు సంపాదిస్తరు. నేను మీ కోసం కొట్లాడి వేల కేసులు పెట్టినా భయపడనోన్ని. గడీల వారసులు కావాల్నా? గరీబోళ్ల బిడ్డ బండి సంజయ్ కావాల్నా గుండెమీద చేయి వేసుకుని ఓటేయండి" అంటూ బండి సంజయ్ ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులిద్దరూ కేసీఆర్ అనే నాణేనికి బొమ్మాబొరుసు లాంటి వారని పేర్కొన్నారు.జిల్లా కలెక్టరేట్ వద్దకు వచ్చిన గుజరాత్ సీఎం, కిషన్ రెడ్డితో కలిసి బండి సంజయ్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి వెళ్లారు. అక్కడ నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ముగ్గురూ కలిసి ఒకే కాన్వాయ్‌లో ఎస్సారార్ డిగ్రీ కాలేజీ వద్దకు వెళ్లారు. అక్కడికి వచ్చి కార్యకర్తలతో ఆ ప్రాంతమంతా జనసంద్రమైంది. వారందరికీ అభివాదం చేస్తూ ముగ్గురు నేతలు ఓపెన్ టాప్ వాహనంపై మాట్లాడుర. ఈ సందర్భంగా బండి కీలక ప్రసంగం చేశారు. "బీజేపీ హైకమాండ్ టిక్కెట్ ఇవ్వగానే మీ అందరి ఆశీస్సులతో కరీంనగర్ బిడ్డగా నామినేషన్ దాఖలు చేసిన. మోదీని మళ్లీ ప్రధానిగా చేసే అవకాశం కోసం కరీంనగర్‌లోని ప్రతి ఒక్కరూ ఎదురు చూస్తున్నారు. భారత్‌ను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న మోదీకి మద్దతివ్వాలని కోరుతున్నా. మీరు నన్ను గెలిపిస్తే నేను మోదీకి ఓటేస్తా కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తే రాహుల్ గాంధీకి ఓటేస్తరు ఎవరు కావాలో తేల్చుకోండి, నేను మీ బిడ్డను. పక్కా లోకల్. మీరు పెంచి పోషించిన బిడ్డను. మీ కోసం నిరంతరం కొట్లాడుతున్న. మీ కోసం లాఠీదెబ్బలు తిన్న. వందల కేసులు పెట్టినా మీకు అండగా నిలిచిన. నిరుద్యోగుల కోసం, ఉద్యోగుల కోసం జైలుకు వెళ్లిన. 317 జీవోకు నిరసనగా ఎంపీ కార్యాలయంలో ధర్నా చేస్తే నా ఆఫీస్ బద్దలు కొట్టి కేసీఆర్ గుంజుకుపోయి జైల్లో వేసినా భయపడలే. ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసం కొట్లాడింది నేను. అగ్రవర్ణాల పేదల కోసం పోరాడింది నేను. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు నాన్ లోకల్... కేసీఆర్ అనే ముఖానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు బొమ్మ, బొరుసు లాంటి వాళ్లు ఏనాడూ రైతులు, విద్యార్థులు, యువకులు, నిరుద్యోగుల, మహిళలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా ఉండలేదు. పరామర్శించలేదు బీఆర్ఎస్ అభ్యర్థి ఏనాడైనా రైతులను ఆదుకున్నడా? పంట నష్టపోతే సాయం చేయించారా? ఏ రోజైనా రైతుల పక్షాన, నిరుద్యోగుల పక్షాన, ఉద్యోగుల కోసం సీఎంకు లేఖ రాశారా? అధికారంలో ఉంటూ సాయమందించారా? కరీంనగర్ స్మార్ట్ సిటీ నిధులు దారి మళ్లిస్తే ఆర్వోబీ నిధులు ఇవ్వకపోతే ఏనాడైనా లేఖ రాశారా? వినోద్ కుమార్ నాన్ లోకల్ మరి కాంగ్రెస్ అభ్యర్థి ఎవరు? లోకలా? నాన్ లోకలా? చివరకు కాంగ్రెస్ క్యాడరే ఏం చెప్పాలో అర్థం కాక కన్ ఫ్యూజన్‌లో ఉంది. ఎవరిని చూసి, ఏం చెప్పి ఓట్లు అడగాలో కూడా తెలియని గందరగోళంలో ఉన్నరు. వందల కోట్లు ఖర్చు పెట్టి టిక్కెట్ తెచ్చుకున్న కాంగ్రెస్ అభ్యర్థి ఏనాడైనా పార్టీ జెండాలు పట్టుకుని మీ పక్షాన పోరాడారా? జనం కోసం ఒక్క ఉద్యమమైనా చేశారా? బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలారా మీరు కష్టాల్లో ఉంటే మీ అభ్యర్థులు ఎన్నడైనా అండగా నిలిచి సాయం చేశారా? కష్టాల్లో ఉండి మీరు వస్తే నేను నాకు తోచినంత సాయం చేశానా? లేదా? ఆత్మపరిశీలన చేసుకోండి. ఇండియన్ పొలిటికల్ లీగ్ (ఐపీఎల్) టీంలో బీజేపీకి మోదీ కెప్టెన్. ఆ టీంలో మేమంతా సభ్యులుగా వస్తున్నాం. మరి కాంగ్రెస్ టీంకు ఎవరు కెప్టెన్ ఎవరు? కెప్టెన్ లేకుండా బరిలో దిగుతున్న టీంను పట్టించుకునేదెవరు? ఇక్కడున్న మంత్రి ఏం మాట్లాడతారో ఎవరికీ అర్థం కాదు మాట్లాడితే తన్నుడు గుద్దుడు వెధవ అంటూ తిట్టడం తప్ప సాధించేదేమీ లేదు. ఈ దేశానికి మోదీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తుకు తెచ్చుకోండి. మోదీని బలపర్చేందుకు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని చేతులెత్తిన



నమస్కరిస్తున్నాను అన్నారు.జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ "బండి సంజయ్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి.. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను చూసిన తరువాత సంజయ్ ఇక ప్రచారం కూడా చేయాల్సిన అవసరం లేదు. మీ ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయి.. రాష్ట్రమంతా తిరిగి ఎన్నికల ప్రచారం చేయాలని కోరుతున్నా. 400 సీట్లతో మోదీ ప్రధాని కాబోతున్నరు. అసలు కాంగ్రెస్ కు ఎందుకు ఓటేయాలి? 6 గ్యారంటీలను అమలు చేశారా? ఇచ్చిన మాట తప్పిన మీకెందుకు ఓటేయాలి? కేసీఆర్ ఏ ముఖం పెట్టుకుని ఓట్లడుగుతున్నవ్? ఏం చేసినవని ఓటేయాలి? నీ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను సిగ్గులేకుండా కాంగ్రెస్ లోకి పంపి రాజకీయం చేస్తున్నవ్? కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందూ దొందే.. నాణేనికి బొమ్మ బొరుసులాంటివి. తెలంగాణలో 17కు 17 సీట్లు గెలవబోతున్నం. తెలంగాణ ప్రజల కోసం పోరాడి జైలుకు వెళ్లిన వ్యక్తి బండి సంజయ్. మీ కోసం జైలుకు వెళ్లిన నాయకుడు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థుల్లో ఎవరు బెటరో ఆలోచించండి. ఆ రెండు పార్టీలు ఎన్నడైనా పోరాటం చేశారా? బీఆర్ఎస్ అభ్యర్థి దోచుకోవడం తప్ప చేసిందేమిటి? బండి సంజయ్ ను భారీ మెజారిటీతో గెలిపించి మోదీకి బహుమతిగా అందించండి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588